శ్రీ టి. నాగిరెడ్డి .-మీరు చెప్పినదానిని బట్టి-డితే అయితే ఎవరిని అడగాలి? There should be somebody whom we can approach to know where the delay has occurred.

Mr. Speaker:—Whom should I ask?

Sri T. Nagi Reddy (Putlur):—Therefore there should be a kind of arrangement where by we should be able to understand where we stand.

Mr. Speaker.—I would consult the Chief Minister and come to some understanding. We will see if the existing rules have to be amended.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య:-మా పొజిషన్ చాల మిజరబుల్‌గా వున్నది. మాకంటె మీ పొజిషను మరింత మిజరబుల్‌గా వున్నట్లున్నది. మీకు పంపితే వస్తుందని మేము ఆశిస్తున్నాము. ఏమి చేయాలో చేతకాని స్థితిలో వున్నానని మీ రంటున్నారు.

మిస్టర్ స్పీకర్ -రూల్సు అట్లా వున్నాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:-అది నిజమే, పరిపాలనలో స్పీకరుకు పెద్ద అధికారాలేమీ లేకుండా, యీ నాలుగు గోడల మధ్యనే స్పీకరుగారుండడం జరుగుతోంది. ఇక్కడ నుండి బయటకు వెడితే మీరుకూడ మాతో సమానమే అవుతున్నట్లున్నది. ఈ హౌస్ యొక్క సపోర్టు మీకువున్నది. మీకు సెక్రటేరియట్ కావాలో ఏమి కావాలో అడగండి. మేము యివ్వడానికి సంసిద్ధంగా వున్నాము.

Mr. Speaker.—I am really thankful to the hon. Members of the House for the support and co-operation they are prepared to give me. All the same I told the House that I would consult the Government first whether I could do anything. Otherwise I will certainly put the matter before the House and seek the co-operation of Members.

MESSAGES FROM THE COUNCIL.

Mr Speaker —I have received the following messages from the hon. Chairman, Legislative Council.

(*i*) *re* :—The Telangana Gram Panchayats (Amendment) Bill, 1962.

"In accordance with rule 174 of the Legislative Council Rules, I transmit a copy of the Telangana Gram Panchayats (Amendment) Bill, 1962 as passed and agreed to by the Legislative Council at its meeting held on 31st July 1962 without any amendment and signed by me".

(*ii*) *re* :—Setting up a Joint Select Committee to consider the Andhra Pradesh Village Panchayats Bill, 1962

"I transmit a copy of the following motion passed by the Andhra Pradesh Legislative Council on 31st July 1962 concurring with the Assembly in setting up a Joint Select Committee to consider the Andhra Pradesh Village Panchayats Bill, 1962.

MOTION

"That this House concurs with the Assembly in setting up a Joint Select Committee of the two Houses consisting of 32 members (24 members from the Assembly and 8 members from the Council) to consider the Andhra Pradesh Village Panchayats Bill, 1962 (L A. Bill No 16 of 1962) and that the following members of this House be nominated to the said Joint Select Committee.

1. Srimati V. Kamalakumari.
2. Sri M. Bhoj Reddy.
3. Sri K. V. Pratap Reddy.
4. Sri K. Adikesavulu Naidu.
5. Sri G. Brahamayya.
6. Srimati M. Suryavathi
7. Sri G. B. Appa Rao.
8. Sri Ch Parasuram Naidu".

(*iii*) *re* :—Setting up a Joint Select Committee to consider the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1962.

"I transmit a copy of the following motion passed by the Andhra Pradesh Legislative Council on 31st July 1962 concurring with the Assembly in setting up a Joint Select Committee to consider the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1962.

MOTION

"That this House concurs with the Assembly in setting up a Joint Select Committee of the two Houses consisting of 32 members (24 members from the Assembly and 8 members from the Council) to consider the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1962 (L.A Bill No. 17 of 1962) and that the following members of this House be nominated to the said Joint Select Committee.

1 Sri N V Gangaraju

2. Sri Ch. Sankara Rao.

3. Sri K Subrahmanyam

4. Srimati Faizunnisa.

5. Sri N Venkatasubbayya.

6 Sri V. P. Raghavachari

7 Sri Ch. Subbarao Chowdari.

8. Sri Ch Parusuram Naidu".

(*iv*) *re* ·—Setting up a Joint Select Committee to consider the Andhra Pradesh Tenancy Bill, 1962.

"I transmit a copy of the following motion passed by the Andhra Pradesh Legislative Council on 1st August 1962 concurring with the Assembly in setting up a Joint Select Committee to consider the Andhra Pradesh Tenancy Bill, 1962.

MOTION

"That this House concurs with the Assembly in setting up a Joint Select Committee of the two Houses consisting of 32 members (24 members from the Assembly and 8 members from the Council) to consider the Andhra Pradesh Tenancy Bill, 1962 (L.A. Bill No. 14 of 1962) and that the following members of this House be nominated to the said Joint Select Committee.

1. Sri K. Ramachandra Reddy.

2. Sri K. Venkata Setti.

3. Sri A. Appanna Dora.

4. Sri A. Seetharam Reddy.

5. Sri D. V. Subba Sastri.

6. Sri A. Guruvareddy.

7. Sri A. Lakshminarasimha Reddi.
8. Sri Ch. Parasuram Naidu".

(*v*) *re*.—Election of six members from the Legislative Council to serve on the Public Accounts Committee.

I am to inform the Legislative Assembly that the following motion has been adopted by the Andhra Pradesh Legislative Council at its sitting held on Thursday, the 5th July 1962 concurring in the recommendation of the Assembly that the Legislative Council do agree to nominate six members from the Council to the Public Accounts Committee of the Assembly for the financial year 1962-63.

MOTION

"That this House concurs in the recommedation of the Andhra Pradesh Legislative Assembly that the Andhra Pradese Legislative Council do agree to nominate six members from the Council to serve on the Public Accounts Committee of the Assembly for the financial year 1962-63 and do proceed to elect in such manner as the Chairman may direct, six members from among the members of the Council to serve on the said Committee."

"I am further to inform the Legislative Assembly that at the sitting of the Legislative Council held on Tuesday, the 31st July 1962 I declared the following members to be durly ellected to the Public Accounts Committee of the Assembly.

1. Sri S. Sidda Reddy.
2. Sri K V. Pratap Reddy.
3. Sri M. Anandam.
4. Sri D. Ramakantarao.
5. Sri Makhdoom Mohiuddin.
6. Sri S Malakonda Reddy."

(*vi*) *re* —Election of six members from the Legislative Council to serve on the Estimates Committee.

"I am to inform the Legislative Assembly that the following motion has been adopted by the Andhra Pradesh Legislative Council at its sitting held on Thursday, the 5th July 1962 concurring in the recommendation of the Assembly that the Legislative Council do agree to nominate six members from the Council to the Estimates Committee of the Assembly for the financial year 1962-63.

MOTION

"That this House concurs in the recommendation of the Andhra Pradesh Legislative Assembly that the Andhra Pradesh Legislative Council do agree to nominate six members from the Council to serve on the Estimates Committee of the Assembly for the financial year 1962-63 and do proceed to elect, in such manner as the Chairman may direct, six members from among the members of the Council to serve on the said Committee".

I am further to inform the Legislative Assembly that at the sitting of the Legislative Council held on Tuesday, the 31st July 1962, I declared the following members to be duly elected to the Estimates Committee of the Assembly :

1. Sri R. Venkata Subba Reddy.
2. Sri E. Satyanarayana.
3. Sri A. Sesha Rao.
4. Smt Faizunnisa.
5. Sri I Sadasivan.
6. Sri G. S Appa Rao.

(*vii*) *re* —Election of four members from the Legislative Council to serve on the Subordinate Legislation Committee

I am to inform the Legislative Assembly that the following motion has been adopted by the Andhra Pradesh Legislative Council at its sitting held on Thursday, the 5th July 1962 concurring in the recommendation of the Assembly that the Legislative Council do agree to nominate four members from the Council to the Subordinate Legislation C mmittee of the ssembly for a period of one year.

MOTION

"That this House concurs in the recommendation of the Andhra Pradesh Legislative Assembly that the Andhra Pradesh Legislative Council do agree to nominate four members from the Council to serve on the Subordinate Legislation Committee of the Assembly for a period of one year and do proceed to elect in such manner as the Chairman may direct, four members from among the members of the Council to serve on the said Committee".

I am further to inform the Legislative Assembly that at the sitting of the Legislative Council held on Tuesday, the 31st July 1962, I declared the following members to be duly elected to the Subordinate Legislation Committee of the Assembly :

1. Sri D. Narayana Reddy.
2. Sri Md. Arif Khan.
3. Sri A. Lakshminarasimha Reddi.
4. Sri Ch. Parusuram Naidu.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

Amendments to the Madras Public Service Commission Regulations, 1950 *as adapted in Andhra Pradesh.*

The Chief Minister (*Sri N. Sanjeeva Reddy*) :—Sir, I beg to lay on the Table a copy of the Notification issued with G.O. Ms. No. 84, General Administration (Services-A), dated 30th May 1962 making amendments to the Madras Public Service Commission Regulations, 1950 as adapted in Andhra Pradesh in accordance with Clause (5) of Article 320 of the Constitution.

Mr. Speaker.— Paper laid on the Table.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, మొన్న రివెన్యూ మంత్రి గారు land revenue collections విషయంలో తూర్పు గోదావరి జిల్లాలో దేవుని నామాలు గా శీశారంతే తీయలేదని చెప్పారు. తిరుపతిరావు గారు కూడా జరిగిందని చెప్పారు. అప్పుడు ఇన్ ఫర్ మేషన్ అడిగామని అన్నారు. ఇప్పటికి వారం పదిరోజులైనది. ఇన్ ఫర్మేషన్ వచ్చి వుంటుంది. ఏమైనదో చెబుతారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి —ఇన్ ఫర్మేషన్ వచ్చిందో లేదో కనుక్కొని చెబుతాను.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య —ఇన్ ఫర్మేషన్ వచ్చింది చెప్పడానికి జంకుతున్నారు. కాదని చెప్పమనండి.

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి —వస్తే చెబుతాము. If it is received I will certainly place it before the House

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH LAND REVENUE ADDITIONAL ASSESSMENT BILL, 1962 (AS REPORTED BY THE SELECT COMMITTEE)

శ్రీ టి. నాగిరెడ్డి —అధ్యక్షా, ఇప్పుడు మనం చర్చిస్తున్న మూడవ క్లాజు మెట్ట భూములకు సంబంధించి పన్ను ఎక్కువ చేయడానికి ఉద్దేశించబడిన క్లాజు. ఈ క్లాజు క్రిందనే ఆంధ్ర ప్రదేశ్ లోని ఎక్కువ భాగం రైతాంగం రాబోతోంది. ఈ క్లాజు యొక్క పరిణామమే దాదాపు అన్ని జిల్లాలలోను రైతాంగం ఎంత భారం మోయబోతున్నారో నిర్ణయించబోయేది. ఈ క్లాజుకు సంబంధించి ప్రభుత్వానికి ఉపయోగపడేటట్లు వివిధ రకాలైన సవరణలను ప్రతి పక్షంవారు సవరణలు ప్రతిపాదించాము మంత్రివర్గం ఈ సవరణలన్నింటిని జాగ్రత్తగా చదివిందో, లేదో తెలియదు కాని వీటిని చదివినట్లయితే ఎన్నో constructive suggestions ఉన్నాయని అంగీకరించక తప్పదు. ప్రభుత్వానికి పన్ను ఏమీ రాకూడదనే ఉద్దేశంతో చేసిన సవరణలు ఇవేమీ కావు. రైతాంగం మీద ప్రభుత్వం మోపదలచుకున్న బ్రహ్మాండమైన ఈ భారాన్ని వీలైనంతవరకు తగ్గించడానికి ఉపయోగపడే సవరణలు ఇందులో పొందు పరచబడి ఉన్నాయి ఇటు వైపున కూర్చున్న ప్రతిపక్ష సభ్యులు పన్నులు వసూలు కాకుండా చేయడానికి అవసరమైన పద్ధతులు అవలంబిస్తున్నారని constructive suggestions ఇవ్వడం లేదనే వాదన, ఆరోపణ న్యాయం కాదు; సబబుకాదు. పోనీ, ప్రభుత్వ పక్షం వారు సక్రమమైన నిర్మాణాత్మకమైన సూచనలను యివ్వలేకపోతే, యివ్వడానికి తగిన తాహతు, శక్తి లేకపోతే కనీసం ప్రతిపక్షం నుంచి వచ్చే నిర్మాణాత్మకమైన సూచనలనైనా ప్రభుత్వం అంగీకరించడానికి ప్రయత్నం చేయాలిగాని, ఒకరూ సూచనలు యివ్వలేదని ఒక వైపున, యిచ్చిన సూచనలు నిర్మాణాత్మకం కావని మరొక వైపున ఈ బిల్లులో దేనినీ అంగీకరించకుండా దాటవేయడాని

చేస్తున్న ప్రయత్నం మంచిది కాదని ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను మనం ఇప్పుడు చర్చచేస్తుండేది dry land గురించి, మొట్ట మొదట సంగతి యిందులో మనం జ్ఞాపకం ఉంచుకోవలసినది dry lands కు ప్రభుత్వం ఏ విధమైన సహాయమూ, సహకారమూ యివ్వలేదని. Dry land areas లో ఏదో 20 సంవత్సరాల క్రితం అక్కడ ఉన్న రైతాంగానికి ఏ సౌకర్యాలు ఉన్నాయో ఆ సౌకర్యాలే ఉన్నాయి కాని ఈ 20 సంవత్సరాల మధ్యకాలంలో క్రొత్తగా యిచ్చిన సౌకర్యాలు ఏమీ లేవు నీటిపారుదల సౌకర్యాలు యిచ్చినవి లేవు అక్కడ అభివృద్ధికి తగిన మార్గాలు అన్వేషించియిచ్చిన ప్రత్యేకమైన సౌకర్యాలు లేవు. అందుచేతనే dry lands లో సాధారణముగా వ్యవసాయం అనేది జూదం. మెట్టప్రాంతాలలో తప్పనిసరిగా పండి తీరుతుందని నమ్మకంగా ప్రభుత్వంకూడా చెప్పలేదు. మెట్టప్రాంతాలలో ఉత్పత్తి తప్పకుండా పెరుగుతుందని ఎవరూ హామీ యివ్వనూలేదు. ముందు యీ సంగతులన్నీ దృష్టిలో పెట్టుకుని యీనాడు నూటికి నూరుపాళ్లు వేయదలుచుకున్నది 75 % కి తగ్గించాము, 25 % వరకు సహాయం చేశాము, అని చెబుతూ అదే మోతాదులో మరింత ఎక్కువ చేయదలచుకున్న ప్రయత్నం ఎంత ప్రమాదకరమైనదో జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరముంది. నిన్న మాట్లాడుతూ ఆంధ్రదేశంలో ఉత్పత్తి పెరగడంలేదా అనే ప్రశ్నకు సమాధానం యిస్తూ పెరుగుతున్నట్లు ఒక కాంగ్రెసు శాసనసభ్యుడు చెప్పడానికి ఒక ప్రయత్నము చేశారు. ఆ ప్రయత్నం ఎంత విఫలమైనదో నిన్ననే చెప్పాము. అయినా వారికి యింకా విపులముగా తెలియజేయడానికి ఆంధ్రదేశంలో మెట్టపంటల పెరుగుదలగురించి మరికొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ఎందుచేతనంటే ఏమాత్రం పంట పెరగకుండా ఉండే ప్రాంతం ఏదయినా ఒకటి వుందా అంటే అది మెట్టప్రాంతం. మెట్టప్రాంతాలలో మనం పండించే పంటలలో వరుసపెట్టి ఆంధ్రదేశంలో పెరగడం లేదనే వాస్తవాన్ని గమనించకుండా కళ్ళు మూసుకుని రైతులమీద అధికమైన పన్నులు వేయడం ఎంత వాస్తవానికి విరుద్ధమో, ఎంత నీతికి విరుద్ధమో అనే విషయాన్ని రుజువు చేయడానికి నేను ఈ చిన్న కార్యక్రమానికి పూనుకోవలసిన అవసరం ఉంది. నిన్న ఒక విషయం చెప్పారు. పోనీ వేరుశనగలో పంట తగ్గిందంటే మరొక దానికి భూమి ఉపయోగ పడవచ్చునుకదా. Millets లో పెరిగి ఉండవచ్చు, పోనీ millets లో లేదనుకుంటే pulses లో పెరిగి ఉండవచ్చు. లేక cotton లో పెరగవచ్చును. "వచ్చు, వచ్చు" అని చెబుతూ ఒకచోట కాకపోతే మరొకచోట పెరిగి ఉండవచ్చుననే అభిప్రాయాన్ని కలిగించడానికి ప్రయత్నం జరిగింది నిన్న. ఆ ప్రయత్నం వాస్తవంకాదని, తప్పు అని నేను రుజువు చేయదలచుకున్నాను. 1953-54 మొదలుకొని 1960 వరకు నా చేతిలో యిక్కడ millets కు సంబంధించిన లెక్కలు, pulses కు సంబంధించిన లెక్కలు, cotton కు సంబంధించిన లెక్కలు ఉన్నాయి. ఆంధ్రదేశంలో మెట్ట ప్రాంతాలలో ఇవికాక వేరుగా పండేవి లేవని అందరికీ తెలుసును. 1953-54 సంవత్సరంనుంచి millets కు సంబంధించినంతవరకు ఎక్కువ భూమి millets క్రింద వచ్చిందా లేదా అవే దానితో నిమిత్తం లేకుండా ఉత్పత్తి పెరగలేదని కనబడుతుంది. 1953-54 లో ఉత్పత్తి అయినన్ని millets యీ 7 సంవత్సరాల కాలంలో ఏ సంవత్సరంకూడా

ఉత్పత్తి కాలేదనే విషయాన్ని గమనించాలి. 1953-54 లో 24,97,000 టన్నులు millets ఉత్పత్తి అయితే 1955 సంవత్సరంలో అంతకన్న తక్కువ, 1956 సంవత్సరంలో యింకా తక్కువ, 1957 లో మరీ తక్కువ, 1958 లో తక్కువ, 1959 లో తక్కువ, 1960 లో కూడా తక్కువే మొత్తంమీద millets కు సంబంధించినంతవరకు పెద్ద millets చిన్న millets లో జరుగుతున్న ఉత్పత్తి ఆంధ్రదేశంలో 1953-54 లో అయిన ఉత్పత్తికి మించి ఒక శేరుఅయినా ఎక్కువ ఉత్పత్తి కాలేదు ఉత్పత్తి పెరిగింది కాబట్టి పన్నులు ఎందుకు వేయకూడదు అనడం తప్పు. మెట్టప్రాంతాలలో ఉత్పత్తి పెరగలేదనే వాస్తవాన్ని గమనించండి. గమనించకుండా మెట్ట ప్రాంతాలలో పన్ను వేయడం అన్యాయం అవుతుంది. వ్యవసాయాన్ని క్షీణదశకు తీసుకొని పోవడానికి కారణం అవుతుంది. వ్యవసాయం అభివృద్ధిచేయడానికి కారణంకాదు అనే విషయాన్ని గమనించాలి. పోనీ pulses లో పెరిగిందాఅని ఎవరైనా ప్రశ్నించవచ్చు, శ్రీరామమూర్తిగారు యిప్పుడు యిక్కడ ఉంటే ప్రశ్నిస్తారు కూడా Pulses సంగతి కూడా తీసుకుందాం. 1953-54లో 3,72,000 టన్నులు పండితే 1955 లో 2,95,000, 1956 సంవత్సరంలో 2,74,000 టన్నులు, 1957 సంవత్సరంలో 2,72,000 టన్నులు; 1958 సంవత్సరంలో 2,64,000 టన్నులు, 1959 సంవత్సరంలో 2,73,000 టన్నులు, 1960 సం॥లో 2,80,000 టన్నులు మాత్రమేకాని దానికన్న ఎక్కువ ఉత్పత్తి pulses లో పెరగలేదు వేరుశనగలో ఉత్పత్తి పెరిగిందాలేదా అనేదానిగురించి చెప్పనవసరంలేదు. జనరలు డిబేటులో చెప్పాం. ఏవిధముగా సంవత్సరం సంవత్సరం తరుగుతూంది అనే విషయాన్ని మీముందు పెట్టాను అయితే మరొకప్రశ్న అడుగవచ్చు. Total ఉత్పత్తి సంగతి దేవుడెరుగు కాని per acre productivity పెరిగింది అంటారు. అది ఎట్లాపెరుగుతుందో నాకు అర్థంకాలేదు. అయితే ఒక్కొక్కసారి సాధ్యమే. తక్కువ భూమిలో ఎక్కువవంట పండినా total ఉత్పత్తి పెరుగకపోవచ్చు తక్కువభూమిలో వేశాము కాని per acre production పెరిగిఉండవచ్చు అనేది సాధ్యం అనుకోవచ్చు Per acre ఉత్పత్తికూడా జాగ్రత్తగా తీసుకుని చూస్తే—మనం వేరుశనగ తీసుకుందాం. Per acre ఉత్పత్తి పెరుగుతున్నదని చెప్పడానికికాదు గాని ఆంధ్రదేశంలో వ్యవసాయం ఎంత ఏస్తబ్ద పరిస్థితిలో ఉందో తెలియజేయడానికి ఉపయోగిస్తుంది. ఒకవిషయం చెప్పి వేరుశనగలో per acre production గుర్తించి విన్నవించగోరుతున్నాను. Per acre production గురించి ఆలోచించినప్పుడు dry-cum-wet cultivation ద్వారా గతసంవత్సరాలలో ఏవిధముగా పెరిగిందో దృష్టిలో పెట్టుకుంటే వర్షాధారపడిన భూములలో ఉత్పత్తి అవుతున్న వేరుశనగ ఏరూపంలో తగ్గుతోంది అనేది అర్థమవుతుంది 1955-65 సం॥లో 46 వేల ఎకరాలు వేరుశనగ నీటిపారుదల ద్వారా పండించుకునేవారము. 1959-60 వచ్చేసరికి 1,16,000 వరకు పెరిగింది కాబట్టి per acre average చూడండి అనవచ్చు. Average is some times a dangerous thing గోదావరి నదికి average లోతు నాలుగడుగులుందని దాటిపోదాంఅంటే మునిగిపోతాము,

Average అనేదానిని within its own limitations అర్థం చేసుకోవాలి. వేరుశనగ పండించే భూమిలో సగానికిపైగా దాదాపు మూడువంతులు యీనాడు wet cultivation ద్వారా irrigated area లో ఉన్నది అనేది జ్ఞాపకం ఉంచుకుంటే ఆంధ్రదేశంలో మెట్టప్రాంతంలో per acre ఉత్పత్తి ఏవిధముగా తగ్గుతూ నిస్తబ్దతగా ఉందో కనబడుతుంది. 1956-57 లో 816 lbs ఉత్పత్తి అయితే 1957-58 సంవత్సరంలో 745 lbs కి వచ్చాయి. 1959-60 సంవత్సరంలో 817 lbs కి మొదటిదానికి వచ్చింది. ఆఖరుకు 1960-61 సంవత్సరానికి 501 lbs కి వచ్చింది

మెట్ట వ్యవసాయానికి సంబంధించినంత వరకు ఆంధ్ర దేశము నిస్తబ్దతలోనే కాదు, ఒక విధమైన దిగజారుడు కార్యక్రమములో వుందనే విషయాన్ని పరిశీలించ వలసిన అవసరము వున్నదని విజ్ఞప్తి చేయదలచు కొన్నాను మెట్ట వ్యవసాయానికి సంబంధించి వీటిని దృష్టిలో పెట్టుకొని సవరణలు పెట్టు కొంటూ వచ్చాము. ఆంధ్ర దేశములో పెరుగుతున్న ఉత్పత్తిని, లేక పెరగకుండా తరుగుతున్న ఉత్పత్తిని, లేక నిస్తబ్దతగా వున్న ఉత్పత్తిని దృష్టిలో పెట్టుకొన్నాము. కరువులు ఎట్లా తరచుగా వస్తున్నవి ఇప్పుడే వి. కె. ఆదినారాయణ గారు చెప్పారు. దేవుడు కూడ అలిగి నట్లున్నాడు వర్షపాతము తగ్గి పోతోంది. రాయలసీమలో కరువు ప్రతి రెండు సంవత్సరాలకొకసారి వస్తున్నది 10 సంవత్సరాలుగా average rain fall తీసుకొని ఇంతకుముందు కంటె ఇప్పుడు తక్కువ అయినదని చూపించారు. దానిని దృష్టిలో పెట్టుకొని మేము సవరణలు ఇచ్చాము. ఒకప్పుడు ప్రభుత్వము చేసిన వాగ్దానాలను దృష్టిలో పెట్టుకొని కూడ ఇందులో కొన్ని సవరణలు ప్రతిపాదించాము. రైతుల మీద బరువు భారం ఎక్కువ పడకుండా ప్రభుత్వానికి ఆదాయము రావడానికి వీలయిన సవరణలు ఇచ్చాము. Surcharge Bill Pass చేసినపుడు 10 రూపాయలలోపు శిస్తు చెల్లిస్తున్నవారికి అదనపు శిస్తువేయకూడదనే సూత్రాన్ని అందరు అంగీకరించారు. ఈ బిల్లును రద్దు చేసినంత మాత్రాన ఆ సూత్రాన్ని ఎందుకు రద్దు చేయాలి. ఆ సూత్రాన్ని అందులో ఇమడ్చండి దానికి తగుమైన విధముగా సవరణలు ఇచ్చాము. గవర్నమెంటుకు help చేయాలని చెపుతున్నారు. గవర్నమెంటు విధానానికి కొంచెము పదును పెట్టడానికి, వారు మరచి పోయిన వాటిని జ్ఞాపకము చేయ డానికి సవరణలు ఇచ్చాము. విశ్వనాథంగారిచ్చిన 86 వ సవరణను ఆలోచించండి అని కోరుతున్నాను. 2. రు. 50 లు కన్న తక్కువ శిస్తు చెల్లిస్తున్నవారి మీద ఏ మాత్రము అదనముగా పడకూడదు అనే అభిప్రాయ ములో మేము వరుసగా కొన్ని సవరణలు ఇచ్చాము. 75 % ఎక్కువ పన్ను వేయాలి అనే దానికి 1% on patta holders paying Rs. 50 and below అని సవరణ ఇచ్చాము అది కూడ అంగీకరించక పోతే కనీసము రు. 25ల లోపు శిస్తు కట్టేవారి మీద అయినా అదనపు భారము పడకుండా చూడమని సవరణ ఇచ్చాము అది కాకపోతే ఒక నాడు అందరము అంగీకరించి, ఈ నాడు తిరస్కరిస్తున్న రు. 10-- ల కన్న తక్కువ శిస్తు కట్టే వారి

మీద అయినా భారము పడకుండా వుండాలనే ఉద్దేశముతో మరొక సవరణ ఇచ్చాము. అది ఒప్పుకొనక పన్ను పడి తీరాలని అన్నట్లయితే వీరిమీద 10% increase చేయాలని మరొక సవరణ ఇచ్చాము. ఈ సవరణ లన్నీ study చేసినట్లయితే నిర్మాణాత్మకమైన ఆలోచన తప్పే ప్రతిపాదనలున్న వని ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరము లేదు. రూపాయల విషయములో అంగీకరించము నష్టము అన్నట్లయితే ఇంకొకటి మనవి చేశాము. తెలంగాణా ప్రాంతములో మెట్టకు సగటు ఎకరానికి 96 నయాపైసలు, ఆంధ్రలో ఎకరానికి సగటున రు. 1-12 నయాపైసలు వచ్చింది. మెట్టకు ఒకరూపాయి శిస్తు అన్నట్లయితే ఆంధ్రప్రాంతములో 50 ఎకరాలు మినహాయించమని, అంత దూరము పోకపోతే 10 ఎకరాలున్నవారిని అయినా మినహాయించమని కోరినాము. తగ్గింపు అనే సూచన theoritical గా బాగానే వుంది Practical గా అది impossible అని మంత్రిగారు శలవు ఇచ్చారు ఇది కమ్యూనిష్టులు ఇచ్చిన సూచనకాదు. 'Enquiry into rural indebtedness' అని డి. వి. నారాయణ స్వామి నాయుడుగారు ఒక రిపోర్టు 1946 లో ఇచ్చారు. వారు అలాంటి సూచన చేసిన సంగతి మంత్రివర్గము దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇలాంటి రిపోర్టులు ప్రకటించడమే అలవాటు గాని, ప్రకటించిన తరువాత వాటిని పరిశీలించడము వాటిని ఆచరణలో పెట్టడము గాని మంత్రివర్గానికి అలవాటు వుండదు. అలవాటు ఎప్పుడయితే తప్పిపోతుందో అప్పుడు జ్ఞాపకము వుండేది కూడ కష్టము. కాబట్టి జ్ఞాపకము చేయదలచుకొన్నాను. In the wet irrigated area of Tanjore, the optimum may be 5 acres while in the Rayalaseema and Circars uplands, it may easily be 30 acres. A rigid definition of an economic holding is extremely difficult and may even be misleading. అని suggestion ఇచ్చారు. ఆ suggestion ను ఆచరణలో పెడితే sub divisions అయి పోతాయి ఆదాయము రాదు అని మంత్రిగారు ఎట్లా వాదించారో అట్లాగే ఒక ఆయన వాదిస్తే ఆయనకు ఒక విషయము చెప్పారు. Attempts at evasion of assesment by sub-division of holding hould be prevented by strictly prohibiting fragmentation of land by that family. కారణాలు లేకుండా అలాంటి fragmentation ను అదుపులో పెట్ట వలసిన అవసరం వుందని, పన్నును వ్యతిరేకించడానికి, తప్పించుకోడానికి వేసే ఎత్తులను తగ్గించుకోవాలని చెప్పారు. 5 ఎకరాలు మాగాణి కాని, 30 ఎకరాల మెట్ట కొన్నిచోట్ల 50 ఎకరాల మెట్ట, అంతకు తక్కువ గాని వున్న వ్యవసాయ దారులకు వారు పండించే పంట పెరుగుతున్నకొద్దీ అప్పు పెరుగుతుంది అనే విషయాన్ని చెపుతూ దానికి నివారణోపాయము శలవు ఇచ్చారు. అప్పుల పాలు కాకుండా వ్యవసాయాన్ని అభివృద్ధిచేసి నిలబడాలంటే కొద్దిగా అయినా మినహాయింపు ఇవ్వాలి తప్ప మరొకమార్గము లేదని చెప్పారు. మినహాయింపు వద్దు. కనీసం అదనపు శిస్తు వేయకుండా వీరిని మినహాయించమని కోరినాము, ఈ కనీస కోరికను అయినా తిరస్కరించడం ఆశ్చర్యము. అంతటితో ఊరు కోలేదు. వెనుకపడిన ప్రాంతాలలో వున్న రైతులమీద ఎందుకుగాను ప్రభు త్వానికి ఇంత కోపము వచ్చిందో! కరువుతో బాధపడుతున్న ప్రదేశాలమీద

దృష్టిని కేంద్రీకరించారు. రాయలసీసులో 17 లక్షల 60 వేల ఎకరాలు, ఆంధ్రప్రాంతములో 1 లక్ష 40 వేల ఎకరాలు, మొత్తం 2 లక్షలు అనుకోవచ్చు మొత్తము ఈ 20 లక్షల ఎకరాలకు 4 అణాలు, అంతసు రెట్టింపు పన్ను కడుతున్నట్లు వుంది. వారిమీద ప్రభుత్వానికి ఒక సర్వడిస్ట్రిబ్యూషన్ మొదట ఒక రూపాయివరకు పెంచుతామని అన్నారు. ఏదో దయతలచి 8 అణాలకు తగ్గించాము అని అన్నారు. 8 అణాలకు తగ్గించినందువల్ల ప్రభుత్వానికి ఎక్కువగా వస్తున్న ఆదాయము ఎంత? 10 కోట్ల సరసు అదనపు శిస్తు వేయదలచుకొన్నారు. ఈ 8 అణాల పరిమితి అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు, నెల్లూరు ప్రాంతాలు, మహబూబ్ నగర్, నల్గొండ ప్రదేశాలలో చూడగలుగుతాము. ఈ విధంగా వెనుకబడిన ప్రాంతాలమీద, అభివృద్ధిని మాత్రం సాధించలేని ఈ చిన్న కారు రైతాంగంమీద ప్రత్యేకమైన శ్రద్ధతీసికొని అభివృద్ధిపరచటానికి బదులు వారిపై ఎక్కువమోతాదులో పన్ను వేయటానికి చేస్తున్న ప్రయత్నం చాలా తప్పు, అలా వేయటం న్యాయంకాదని మేము చెప్పదల్చాము. గతరోజు మేము దానిలో ఒక సవరణ ఇచ్చాము. అందరిపై అంతో ఇంతో పన్ను పెరగటానికి, ఎవరికి ఎక్కువభారం లేకుండా వుండటానికి కమ్యూనిస్టుపార్టీ ఒక సవరణ పెట్టింది. ఇప్పుడువుండే ఎగ్జిస్టింగ్ రేటు నాలుగు అణాలు, అంతకన్నా తక్కువ అని అనుకొంటే maximum rate గా నాలుగు అణాలకు పెంచవలసిందని, నాల్గణాలు, అంతకంటే తక్కువవున్న వాటన్నింటిని సమన్వయపరచి నాల్గు అణాలు చేయాలని, నాల్గణాలపైన ఎనిమిదణాలలోపు వుండేవాటిని ఎనిమిది అణాలు చేయాలని, ఎనిమిది అణాలపైన రూపాయిలోపు వుండేవాటిని రూపాయ చేయాలని, 1-0-0, 2-0-0 ల మధ్య వుండేవాటిని 2 రూపాయిలు చేయాలని, 5-0-0, 7-8-0 ల మధ్య వుండేవాటిని 7-8-0 చేయాలని, 7-8-0 నుండి 10 వరకు వున్నవాటిని 10 రూపాయలు చెయ్యాలని 10-0-0, 12-8-0 మధ్య వుండే వాటిని 12-8-0 చేయాలని, 12-8-0, 15-0-0 మధ్యవుండేవాటిని 15 రూపాయలు చేయాలని ఒక సవరణ ఇచ్చాము. ప్రభుత్వం ఈ సవరణను జాగ్రత్తగా పరిశీలించిందో, లేదో మాకు తెలియదు. అంతో ఇంతో డబ్బు పనరు రావాలను కొన్నప్పుడు ప్రతిపక్షంనుండి సక్రమమైన, నిర్మాణాత్మకమైన సూచనలు వచ్చినప్పుడు బరువు అన్నది ఎక్కువగా ఒకరిపైననే పడకుండా చూసే పద్ధతిమీద కమ్యూనిస్టుపార్టీ ఇచ్చిన ఈ సవరణగురించి ప్రభుత్వం ఎందుకు తన అభిప్రాయం విశదీకరించదో నాకు అర్థం కావటంలేదు జాగ్రత్తగా ఆలోచించవలసిన సవరణ ఇది. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది, ప్రజలపై పెద్ద మోతాదులో పన్నులభారం పడదు. ప్రభుత్వం అంగీకరించటానికి అనువైన సవరణ ఇది. మేము చెప్పినట్లు small holdings మీద exemption ఇవ్వటానికి ప్రభుత్వం తిరస్కరించింది కాని agricultural income tax ను రద్దుచేసింది. దానివల్ల ఎవరికిలాభము అని మేము ప్రశ్నించాము. ఆ ప్రశ్నకు సమాధానం రాలేదు. Small holdings exemption ఇవ్వటానికి ప్రభుత్వం విరుద్ధం. 500 రూపాయలపైన శిస్తు చెల్లించేవారికి రూపాయికి ఎనిమిదణాల చొప్పున కట్టాలనే చట్టాన్ని రద్దుచేశారు. క్రిందివారికి

తీసివేయటానికి ప్రయత్నించకుండా పైవారికే అవసరమైన సహాయం చేశారు. దానివల్ల ప్రభుత్వానికి వచ్చిన నష్టం దాదాపు 90 లక్షలు కనీసం ప్రభుత్వం ఈ బిల్లులో ఒక limit పెట్టి అయినా సర్చార్జి విషయం అంగీకరించకుండా వుండే ఏర్పాటు ఏదైనా చేయవలసివుంది అందుకు మేము చిన్న చిన్న వ్యవసాయ దారులకు రక్షణ ఇవ్వవలసిందని కోరుతున్నాము అందుకు మేముపెట్టిన సవరణ లను జాగ్రత్తగా పరిశీలించి అంగీకరించాలని, సాధ్యం అయితే 50 రూపాయల లోపు శిస్తు చెలించేవారిపై అదనపుశిస్తు వేయకూడదనే సవరణ అంగీకరిస్తే మంచిదని మనవిచేస్తున్నాను. అదికూడా వారికి కష్టమయితే బాధని అనిపిస్తే కనీసం వారుచేసిన వాగ్దానాన్ని చెల్లించుకొనటానికి 10 రూపాయలకన్నా తక్కువ శిస్తు చెల్లించే వారిమీదనైనా ఈ అదనపు పన్నులభారం వేయకుండా ప్రభుత్వం చూడాలని కోరుతున్నాను. కనీసం 25 ఎకరాల మెట్టప్రాంతాలను, రాయలసీమకు సంబంధించి 25-30 ఎకరాలవరకు మినహాయిస్తె నారాయణ స్వామిగారు వ్రాసినట్లుగా వారికి న్యాయం కలుగచేసినట్లు అవుతుంది. కనీసం 20-25 ఎకరాలనైనా మినహాయించాలని కోరుతున్నాను 30 అంగుళాలకన్నా తక్కువ వర్షపాతం ప్రాంతాలనో రాయలసీమ ప్రాంతంలో కానివ్వండి, గుంటూరుజిల్లాలో మూడు తాలూకాలనండి, నెల్లూరుజిల్లాలో నాల్గు తాలూకా లనండి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో కొన్ని ప్రాంతాలు అనండి, ఈ ప్రాంతాలలోని రైతులకు అప్పులు ఎక్కువగా వున్నాయి అని రిపోర్టులలో వున్నాయి. "Nowhere it is more true that agriculture is a gamble in the monsoon" అని చెప్పి అన్నిప్రాంతాలను గురించి కృష్ణస్వామి అనే ఆయన మోనోగ్రాఫ్‌లో వ్రాసి పెట్టారు అట్లాగే నారాయణస్వామి నాయుడు గారు వ్రాస్తూ ఇక్కడ lowest per capita incomeవుందని, ఈ ప్రాంతాలలో more heavily indebted peasantry వున్నారని వ్రాశారు. ఆంధ్రప్రాంతంలో 30 అంగుళాల కన్నా తక్కువగా వర్షపాతం వుండే ప్రాంతాలలో lowest per-capita income వుందని అక్కడ heavily indebted peasantry ఎక్కువగా వున్నారు కాబట్టి అక్కడి వారికి కనీసమైన రక్షణ ఇవ్వాలని జ్ఞాపకం వుంచు కొంటే ప్రభుత్వం మేము ఇచ్చిన సవరణను అంగీకరించాలని కోరుతున్నాము. Clause లో ప్రొవిజో పెట్టారు దానిని తొలగిస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టం తక్కువ. బహుశా 10 లక్షల రూపాయలు తగ్గుతాయేమో.

ఇక ముగించటానికి ముందు మంత్రి వర్గాన్ని కొక విజ్ఞప్తి చేయదలచు కొన్నాను. ఇది prestige కి సంబంధించిన సమస్య అనుకొంటే తప్పని సరిగా మొండి తనం అనేది ఆవేశిస్తుంది అదివస్తే ఎవరు ఏమిచెప్పినా వినే పరిస్థితి వుండదు. ఇవాళ ఏ కన్సెషన్ ఇచ్చినా అది ప్రతిపక్షంచేస్తున్న ఆందోళనవల్ల అనుకొని, ప్రతిపక్షం చేసిన సూచన అని కాని అనుకోరాదు, ప్రతిపక్షం ఇచ్చిన సూచనలు అంగీకరిస్తే అది ప్రతిపక్షం యొక్క బలాన్ని పెంచటానికి ఉపయోగ పడుతుంది కాబట్టి అది అంగీకరించడానికి వీలులేదనే మొండి తనంతో ప్రభుత్వం వ్యవహరించటం న్యాయంకాదు. ప్రతి పక్షంను తన సూచనలను జాగ్రత్తగాను, నిర్మాణాత్మకంగాను చేయమని ప్రభుత్వం

కోరింది. అందువల్ల ప్రతి పక్షం నిర్మాణాత్మకంగా సూచనలు చేసింది కాని ప్రభుత్వం తన మొండిపట్టును వదలివేయనిచో ప్రతి పక్షం ప్రజా చైతన్యాన్ని తెలుపవలసిన అవసరము ఏర్పడుతుంది. ప్రజలలో ఆందోళన పెరుగుతున్నది. ఈ ఆందోళనను చూచి ప్రభుత్వం బెదరిపోవలసిన అవసరం లేదని పట్టుదల మొండిపట్టును ప్రదర్శించి ప్రతి పక్ష సూచనలను త్రోసి వేసి ఉన్న బిల్లును ఉన్నట్లే ప్రజలమీద వేసిన అది చాలా భారమౌతుంది. రాత్రిం బగళ్ళు బిల్లులోని వివరాలు గురించి చదివి ఎంతో శ్రమపడి ప్రతిపక్షం కొన్ని సూచనలను చేసింది కాన ఈ సూచనలన్నింటిని తిరస్కరించడం ఆంధ్ర దేశానికి, వ్యవసాయాభివృద్ధికి శ్రేయోదాయకం కాదని విజ్ఞప్తి చేస్తూ ఇప్పుడు మేము చేసిన సూచనలను జాగ్రత్తగా పరిశీలించమని, ఓటుకు రాకముందే మంత్రిగారు వాటిని అంగీకరించి అసెంబ్లీ ఆమోదాన్ని సంపూర్ణంగా పొందుటకు ప్రయత్నిస్తారని నమ్ముతున్నాను.

*రెవిన్యూశాఖా మంత్రి (శ్రీ యస్. రామచంద్రారెడ్డి):— ఈ మూడవ క్లాజుకు ప్రతిపక్షంనుండి చాలా సవరణలు వచ్చాయి. దానిపై దాదాపు పది మంది సభ్యులు మాట్లాడారు. కాని ప్రభుత్వ దృష్టికి క్రొత్త విషయాలేమీ తీసుక రాబడలేదు ఇప్పుడు సభ్యులు మాట్లాడిన విషయాలన్ని general discussion లోను, సెలెక్టు కమిటీలోను వచ్చినవే. వాటి నన్నింటిని గురించి సెలెక్టు కమిటి రిపోర్టుపై సభ్యులు మాట్లాడినప్పుడు వివరంగా చెప్పాను. ఐతే graded taxation పై exemptions పై సభ్యులు ఎక్కువగా stress చేశారు. మెట్ట ప్రాంతాలలో కరువు కాటకాలు వస్తున్న విషయం; rural indebtedness ఎక్కువగా ఉన్న విషయము కొంతవరకు ఒప్పుకోక తప్పదు. మాగాణి ప్రాంతాలలో ఎక్కువగా ఉత్పత్తి జరుగుతున్నది. గాన ఎక్కువగా క్రొత్త ప్రాజెక్టులు, చెర్వులు, కుంటలు ఎక్కువగా నిర్మించి రైతులకు అధిక సౌకర్యాలు కలిగించాలని ప్రయత్నిస్తున్నాం. అందువల్ల మాగాణి ఉత్పత్తికి, మెట్టప్రాంతాల ఉత్పత్తికి తేడా ఉన్నదనే విషయం అంగీకరించక తప్పదు. కాని సభ్యులు చెప్పినట్లు graded taxation చూచుటకు బాగానే ఉంటుంది. దానివల్ల చాలా ఇబ్బందులు వస్తవి. Exemptions విషయంలో కూడ ఇబ్బందులున్నవి. అది corruption కు దారి తీస్తుంది. Lower levels లో ఉన్న corruption ను అరికట్టుటకు ప్రయత్నిస్తున్నా పూర్తిగా సాధ్యం కాలేదు. కాబట్టి రైతుకు సుస్థిరత చేకూర్చుటకు సర్చార్జి, Commercial taxes వగైరా అన్ని repeal చేస్తున్నాము. వావిలాల గోపాలకృష్ణయ్యగారు taxation చాలా regressive గా ఉన్నదనీ progressive taxation కాదని అన్నారు. చిన్నవారిపై భారం ఎక్కువగా మోపుతున్నాంఅని, పెద్దవారికి రక్షణ చేకూరుస్తున్నారని అన్నారు. కాని యదార్థం కాదు పెద్దవారిపై వేయవలసిన పన్నులు వేస్తూనే ఉన్నాం. స్వాతంత్ర్యం వచ్చినపిమ్మట weaker sections ను protect చేయుటకు జాగీర్దార్లను, జమీందారులను, పట్టేదారులను రద్దుచేయుటకు చట్టం చేసింది. ఆ legislations అన్ని పెద్దవారిని బాగుచేయుటకు జరిగినవా? లేక పేదల రక్షణకు జరిగినవా? Agricultural Income tax చట్టం అనుభవం నేను ఇది

వరకే మనవి చేశాను రైతులు ఆ లెక్కలన్నీ తయారుచేయలేమని కొద్దో గొప్పో ఇస్తాము గాని ఈ ఇబ్బందులుమాత్రం పెట్టవద్దని రైతులనుండి representations వచ్చాయి వీటి అన్నింటి దృష్ట్యా రైతుకు ఎంత సుస్థిరత చేకూర్చుటకు ప్రభుత్వము ప్రయత్నం చేస్తున్నది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు 30 సంవత్సరాల క్రితం settlement జరిగింది. అప్పటినుండి తరాలలో మార్పులు వచ్చాయి. భూసారంలో మార్పులు వచ్చాయి భూసారాన్ని రక్షించుటకు ఎంతో ప్రయత్నం చేస్తున్నాం. Afforestation, contour bunding schemes కొరకు లక్షలాది డబ్బును ఖర్చుచేసి వరదలు వాగులు వచ్చినప్పుడు భూసారం పోకుండా చేయుటకు ప్రయత్నం చేస్తున్నాము. వరదల, వాగుల ద్వారానేగాక గాలికికూడ భూసారం లేచిపోతుంది అందువల్ల Chemical fertilizers నే గాక; పశువుల మందలు ద్వారాను, పందుల, పశువుల ఎరవుల ద్వారాను భూసారాన్ని రక్షించుకొనుటకు ప్రయత్నం చేస్తున్నాం. Standardisation ద్వారా కొద్దో గొప్పో పెంచారని నాగిరెడ్డిగారు కాబోలు అన్నారు. 0–2–0 మాత్రమే భూమిశిస్తు చెల్లిస్తున్న భూములు ఎలాంటివో ఆలోచించాలన్నారు నిజమే, కాని ఒక ఎకరం భూమి అని పట్టా ఉన్నప్పుడు 0–2–0 మాత్రమే ప్రభుత్వానికి చెల్లించడం ఎంతవరకు భావ్యమో కూడ ఆలోచించాలి. ఎప్పుడో settlement జరిగింది తరాలలో మార్పులు వచ్చినవి. కాబట్టి మెట్టప్రాంతాలవారుకూడ కొంత భరించి మన ప్రణాళికా కార్యక్రమాన్ని కొనసాగించుకోవాలి. అందువల్ల మెట్టప్రాంతాలవారుకూడ కొంత భరించవలసి ఉంటుంది.

కేవలం వ్యవసాయంవల్ల గిట్టుబాటుకావడం లేదని మాట వరుసకు అంగీకరించినా, బీడుగా పడిపోయిన పొలాలనుంచికూడ కొంత రాబడి వస్తున్నదని గ్రహించాలి. గడ్డి బీడులు వేసో, పొలాలలోకట్టి పుల్లలుకొట్టి అమ్ముకొనో, ఎకరంమీద 10, 15, 20/- రూపాయలు సంపాదిస్తున్న ఘటనలు ఉన్నవి. ప్రతిచోట ఆవిధంగా వస్తున్నవని నేను అనడంలేదు. పొలాలను బాగుపరచుకొనడానికి, సారవంతముగా చేసుకొనుటకు, పెంటలుపోసి, పశువుల్లనుకట్టి కొంత ఖర్చుపెడతారు. అలాగే గొర్రెలను మేపుకొనుటకు పొలాలను యివ్వడంవల్లకూడ రైతులకు కొద్దిగా ఆదాయం వస్తుంది. ఈవిధంగా పంటలు లేకపోయిన, పండకపోయినకూడ ఆపొలాలనుంచి కొంత ఆదాయం తీస్తున్నారు. పెద్దగా లాభాలు జుర్రుకొంటున్నారని నేను అనుటలేదు. When compared to wet lands, ofcourse their position is very bad; that we must admit సర్కారు జిల్లాలకుపోయి చూచినట్లయితే, పేద భూములతో అక్కడ కాస్యైనట్సు పండిస్తున్నారు. ఈ పరిస్థితులన్నిటిని దృష్టిలో పెటుకొన్నప్పుడు, రైతు శ్రమించనిదే, ఏమాత్రం ఫలితంరాదని తెల్పుతున్నది. శ్రమమీదే ఫలితం ఆధారపడి ఉంది అనంతపురం జిల్లాలాంటి ప్రాంతాలలో కరువుకాటకాలు, దురదృష్టవశాత్తు ఏర్పడుతున్నాయి. గడచిన 4, 5 సంవత్సరాలుగా ప్రభుత్వ కృషివల్ల పరిస్థితులు అక్కడక్కడ కొద్దిగా మెరుగుగా ఉంటున్నవి. కరువు నివారణకు తాత్కాలిక నివారణోపాయలతోపాటు, శాశ్వత నివారణోపాయాలుకూడ ప్రభుత్వం అమలుచేస్తున్నది. ఎన్నో conferences పెట్టి

ఆ ప్రయత్నాలు కొనసాగిస్తున్నాము. అవసరం అయితే sub soil water tap చేయాలా అనికూడ అనుకొంటున్నాము. లేకపోతే subsidy wells ను ఎక్కువచేస్తే బాగుంటుందా అని కూడ అనుకొంటున్నాము. ఈమధ్య అనంతపురం, కడప మొదలైన ప్రాంతాలు వెళ్లి చూసివచ్చాను. గత 4, 5 సంవత్సరాలుగా ప్రభుత్వం చేస్తున్న కృషివలన, ఆప్రాంతాలలో కొంత అభివృద్ధి జరిగింది బావులు త్రవ్వుకొని అక్కడ తోటలను పెంచుకొని పచ్చగా ఉన్న పొలాలుకూడ కొన్ని కనపడ్డాయి ప్రతిచోట ఆవిధంగానే ఉందని నేను అనడంలేదు రైతు శ్రమపడినచోట కొద్దిగా అభివృద్ధి కనపడుతున్నదని మాత్రమే మనవిచేస్తున్నాను. అటువంటి పొలాలపై సాగుచేసిన రెండవపాలు మాత్రమే మెట్టరేటు ఉన్నది. రిమిషన్సుకు, ఈనిబంధనలు మినహాయించవద్దని కోరుతున్నాను అవసరం అనుకొంటే ఆ రిమిషన్ రూల్సును మార్పుచేసుకో వచ్చు. హెచ్చుప్రాంతాలకు ఆరిమిషన్ సౌకర్యాలు, అవసరం అయినప్పుడు ఏర్పాటుచేసుకోవచ్చు. రెండవపాలు పన్ను అనేది out moded కాదా అని అడుగుతున్నాను. ప్రణాళికా కార్యక్రమాలను సక్రమంగా కొనసాగించు కోవాలని అనుకొన్నప్పుడు కొద్దోగొప్పో భారం వహించక తప్పదు. పన్నులు వేస్తున్నప్పుడు మానసికంగా కొంతబాధ ఉండవచ్చు దానిని సదోవిధంగా ఓపికగా అనుభవించవలసి ఉంటుంది. అంతేకాని "పన్నులువద్దు" అని తాత్కాలిక సౌకర్యంకొరకు మనం చూస్తే, వచ్చే తరాలవారు మనపై రాళ్లు విసురుతారు. మోయలేనంత భారం వేయాలనే సంకల్పం ప్రభుత్వానికి ఎంతమాత్రములేదు. మనం ప్రాజక్టులను కట్టుకొన్నాము అంటే వెంటనే కొన్ని సద్యః ఫలితానికి రావు. అవి పూర్తి అయ్యేసరికి 15, 20 సంవత్సరాలు పట్టవచ్చు మైనరు ఇరిగేషన్ లాంటివి వెంటనే ఉపయోగంలోనికి వస్తాయి. వాటివల్ల ప్రయోజనాలు వెంటనే కనుపించవచ్చు. అందుచేత అన్నిరకాల అభివృద్ధి కార్యక్రమాలను మనం చేబట్టవలసి ఉన్నది. Self generating economy కావాలనుకున్నప్పుడు, తప్పకుండా కొన్ని కార్యక్రమాలను చేబట్టాలి. లేకపోతే static అయిపోతాము ఎక్కడ కూర్చున్నవాళ్లము అక్కడే ఉండవలసి వస్తుంది. అందుచేత కొద్దో, గొప్పో భారంవహించి అభివృద్ధిని సాగించుకోవాలి. రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ, సర్‌చార్జిని తీసివేయుటవలన, పొగాకు పండించేవారు బాగుపడ్డారని, అందుచేత మూడవక్లాజును delete చేయాలని అన్నారు. వారు ఏభావంతో అలా అన్నారో తెలియడంలేదు. మెట్టభూములకు సంబంధించినంతవరకు అసలు, ఆభూములలో "అభివృద్ధే జరుగలేదని" కూడ వారన్నారు అదిమాత్రం వాస్తవంకాదు. ఎన్నోచోట్ల బావులు త్రవ్వుకొని తోటలువేసుకొనడం జరుగుచున్నది. అటువంటిచోట్ల మాగాణి ధారా వేయడం జరుగుతున్నది. వాటిపై ప్రత్యేకంగా పన్నులు సమీ వేయుట జరుగుటలేదు. ఈవిధంగా కొంతవరకు మెట్టభూములు అభివృద్ధి చెందుతున్నది. Contor bunding కొరకు, afforestation కొరకు రెండు మూడు ప్రణాళికలలో కొంత కేటాయించి ఖర్చుపెట్టాము. అలాంటప్పుడు మెట్టభూములమీద tax revision అవసరం మొదట 100% పెంచాలని అనుకొన్నప్పుడు, సెలక్టు

కమిటీలో దానిని 25 % తగ్గించి 75 % వేసుకోవాలని అనుకొన్నాము. నిజంగా అలా relief వచ్చినప్పుడు నేను మొదట చెప్పినట్లుగా, సభ్యులనుంచి అభినందనలు రావలసిఉన్నది. కాని అలా రాలేదు గౌరవసభ్యులు 'ఘోరం', "సహేతుకంకాదు" "regressive method" అనే పదాలను వాడేరు. ప్రత్యేకంగా వాటికి సమాధానం చెప్పకపోయినా, సక్రమంగానే ఈ భారం మోపబడిందని మనవిచేస్తున్నాను. కొద్దిగా భారం వహించక తప్పదనికూడ మనవిచేస్తున్నాను. అనంతపురం మొదలైన ప్రాంతాలగురించి కొందరుసభ్యులు చెప్పేరు. నాకు ఆప్రాంతాలేమీ క్రొత్తవికావు. నేనూ 5, 6 సార్లు ఆప్రాంతాలకు వెళ్లి చూచాను. గడచిన 4, 5 సంవత్సరాలుగా ప్రభుత్వం కొన్ని relief కార్యక్రమాలు జరిపింది. ఏవైన అవాంతరాలు వచ్చినప్పుడు, తగిన relief యివ్వడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉందని మనవిచేస్తున్నాను. భూములయొక్క ధర demand and supply మీద ఆధారపడి ఉందని శ్రీ సుబ్బయ్యగారు అన్నారు. Demand and supply అన్నది ఒక్కటేగాక, అనేక ఇతర factors మీద కూడ ఆధారపడి ఉన్నదని మనవిచేస్తున్నాను. Slumps వస్తే ఎలాగని అన్నారు. రెండవ ప్రపంచయుద్ధం తరువాత ఒకటి రెండు సార్లు తప్ప ఎక్కువగా slumps వచ్చినట్లుగా లేదు అందుచేత వ్యవసాయంవల్ల గిట్టుబాటు కావడంలేదని అనడం, అంతగా భావ్యంకాదు.

నిన్న కొంతమంది మిత్రులు మాట్లాడారు. ఇవ్వాళ నాగిరెడ్డిగారు యిదే విషయం చెప్పారు. ఈ groundnut యింకా యితర వ్యాపార పంటలు ఏ మాత్రంకూడా గిట్టుబాటు కావడంలేదని వాటిలో నష్టం వస్తోందని చెప్పారు. అయితే యీ విధంగా ఎందుకు నష్టం వస్తోందో చెప్పలేదు. దీనికి చాలా కారణాలు వున్నాయి. మనం శాస్త్రీయంగా వ్యయసాయం నేర్చుకొన్నప్పుడే ఏ పంట అయినా లాభకరంగా వుంటుంది. ఆ విధంగా చేయలేకపోతే చిక్కులు వస్తాయి. కేవలం groundnut పైననే ఆధారపడితే అది ప్రతి సంవత్సరం లాభకరంగా వుండక పోవచ్చును. అనుభవజ్ఞులైన వారిని మనం అడిగితే Rotation ప్రకారం crops వేయవలసి వుంటుందని చెప్పుతారు. Rotation of crops is necessary ఈ సూత్రాన్ని పూర్తిగా మరచిపోయి కేవలం groundnut వేసుకుంటాము అని వేసుకొని తర్వాత నష్టం వచ్చిందంటే లాభంలేదు. Seasonal conditions ప్రకారం వేసుకోవాలి. అయితే యిక్కడ యింకొక విషయం మనం గుర్తుంచుకోవాలి సామాన్యంగా మెట్ట భూములు వున్నవారికి మాగాణీ భూములు కూడా కొద్దో గొప్పో వుంటాయి. ఏవైన పెంట ఎరువులుగాని, మేక మందల ఎరువులుగాని కేవలం మాగాణి భూములకు మాత్రమే వేస్తారుగాని మెట్టభూములకు కూడా కొంత యీ ఎరువు వేయాలనే ఆలోచన మాత్రం మన రైతులకు లేదు. నాకు practical experience వున్నది. ఆ విధంగా చేసి భూములలో పంటలు రమ్మంటే ఎలా వస్తాయి? మనం చేసే శ్రమదానంలో కొంత లోపంవుండి పంట పండలేదంటే ఎలా చెప్పండి? ఒక్క మెట్ట భూమి మాత్రమే 4 ఎకరాలు వున్నవాడిని

చూడండి. అతను ఆ భూమిని బాగా వ్యవసాయం చేస్తాడు. మాగాణీ మెట్ట రెండు భూములూ వున్నవారిని చూడండి.

శ్రీ పి. సుందరయ్య:—మాగాణీ భూములకు నీరు లభ్యం అవుతుంది కాబట్టి ఎరువులుకూడా ఎక్కువగా వేస్తే అదనంగా 3, లేక 4, బస్తాలు ఎక్కువ పంట పండుతుందనే ఆశతోనే ఎరువులు వేస్తారు. మెట్టపై ఎరువులు వేస్తే నీరులేక పంట పోవచ్చును. లేదా తెగుళ్లువచ్చి నాశనం అయిపోవచ్చును. అందుచేతనే మెట్టపై అదనపు శిస్తు వేయకూడదని మా వాదన.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—ఆ విషయం నేను ఒప్పుకుంటున్నాను. కాదనడంలేదు. మెట్ట భూముల విషయంలో అశ్రద్ధ చేస్తున్నారని మాత్రమే నేను చెప్పుతున్నాను. పూర్తిగా అశ్రద్ధచేసి లాభం రమ్మంటే ఎలాగ వస్తుంది? మనం యిచ్చే fertiliseres మాగాణి భూములకు వేసినా కనీసం Compost mannures అయినా కనీసం 10 % వరకు యీ మెట్ట భూములకు వేయాలి. అప్పుడు కొద్దో గొప్పో ఫలితం వుంటుంది. ఈ ప్రశ్న నిన్నను లేవదీస్తె నేను Director of Agriculture తో విచారించాను. 'ఏమిటయ్యా మీరు యిచ్చిన సమాచారం యిలా వుంది? వారు చూస్తే ఆ విధంగా చెప్పుతున్నారు యీ cash crops లో ఫలితం రాలేదని అంటున్నారు', అని చెప్పాను. అంకెలుచూస్తే నిజమే కనిపిస్తుంది 1950 వ సం. నుంచి 1960 వరకు ఏ విధంగా ఫలితాలున్నాయో సమాచారం అడిగాను. యీ పంటల విషయంలో average మారిపోతోంది. ముఖ్యంగా food crops వైపు ప్రజల దృష్టి మరలి ఆ విధంగా లాభం వుంటుందంటె వాటినే వేస్తున్నారు. Average లో మార్పు వస్తున్నది. కాబట్టి లెఖ్కలు సరిగ్గా సరిపోవడంలేదని Joint Director of Agriculture చెప్పారు.

శ్రీ టి. నాగిరెడ్డి:—నిజమే Millets విషయంలో average లో మార్పు వస్తోంది అయినా ఆ Millets లో production మాత్రం పెరగలేదని మనకు కనుపిస్తుంది. Groudnut 'వేస్తే నష్టం వస్తుందేమో అన్న భయంతోనే Millets వేయడానికి రైతులు పూనుకుంటున్నారు. The total production of millets has not increased.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—Rotation of crops పద్ధతిని రైతుకు ఎందుకు వ్యయసాయం చేయడంలేదో ఆలోచన చేయవలసిన అవసరం వుంది. అంతేకాక మనము యీ Cash crops గురించి లెఖ్కలు చూచినప్పుడు standard crop ఏదో నిర్ణయించాలి. ఒక్క groundnut లెఖ్కలతో కట్టుబడి వుండకుండా wet lands అయితే paddi is the standard crop అనీ, dry land కు జొన్న లేక రాగి అనీ లెఖ్కలు వేసుకొని, ఆతరువాత వాటిని అవసరం అయిన manures మొదలైనవి workout చేసి మనము ఎంతవరకు గిట్టుబాటు అవుతుందో చూసుకోవాలేగాని ఒక్క groundnut గురించి మాత్రమే work out చేసి రైతులకు నష్టం వస్తోందని చెప్పడం న్యాయంకాదు. ఆ విధంగా లెఖ్కలు

చూసుకుంటె తప్పకుండా రైతుకు గిట్టుబాటు అవుతుందని తెలుస్తుంది. ఒకవేళ గిట్టుబాటు కాకపోతె యింకా కొన్ని కారణాలు వుండవచ్చును. ఉదాహరణకు మిడుతల దండులు, తెగుళ్లు వచ్చి పంట పోవడము సాధారణంగా జరుగుతూ వుంటుంది అవి వచ్చి కేవలం paddy మీదనే కాకుండా యితర crops మీద కూడా పడి, వాటిని నాశనం చేస్తున్నాయి. ఎక్కువగా వెసలు మొదలగు మెట్ట పైర్లను నాశనం చేశాయి. వీటిని యీ crops ను యీ తెగుళ్లనుండి సంరక్షించుకొనడానికి spraying అవసరం. యీ spraying అనేసరికి నాకు ఒక విషయం గుర్తుకు వస్తోంది. 2 సంవత్సరాల క్రితం నేను మా ప్రాంతాల రైతుల దగ్గరకు వెళ్లినాను వాళ్లు నాతో చెప్పిన విషయాలు ఇవి. ఈ spraying చెయడం అంటె ఖర్చుతో కూడిన పని. అందుచేత మెట్ట పైర్లపై యీ spraying చేస్తే ప్రయోజనకారిగా వుండదు. మాగాణి భూములు అయితే spraying చేయించుకొంటాం అని అన్నారు అందుచేత యీ మెట్ట వ్యవసాయింపై రైతులలోకూడా కొంత నిర్లక్ష్యం, కొంత అశ్రద్ధ వుందని చెప్పకతప్పదు. అందుచేత రైతులు అశ్రద్ధచేసి గిట్టుబాటు కావడం లేదని చెప్పడం బాగులేదని నేను చెప్పిన statement లో కొంత justification వుందని మీకు తెలుసును. మనం ప్రణాళికలు వేసుకొని ముందుకు పోవాలనుకుంటున్నాము. కాబట్టి రైతులు కొంత భారాన్ని యీ విధంగా మోయక తప్పదు. మరికొంత మంది rainfall ను basis గా తీసుకొని యీ additional assessment వేయమన్నారు. ఈ Principle అయితె బాగానే వుంది. Rain fall ను basis గా తీసుకొని చేయాలి అనేకంటె అసలు మొత్తం రాష్ట్రంలోనే dry assessment లేకుండా చేస్తే పీడా పోతుంది. 30" rain fall వున్నచోట్లలో మాత్రమే యీ additional levy వేయాలన్నారు. ఆ విధంగా చేయాలంటె జిల్లాలన్నింటికి remission యివ్వాళ్ళి వుంటుంది. ఎదో కరువు వచ్చినప్పుడో లేక యితర Natural calamity వచ్చినప్పుడో remission యివ్వడానికి provision ఎలాగూ కల్పించబడింది.

*శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల).—30" కంటె తక్కువగా rain fall వున్న ప్రదేశాలను scarcity areas క్రింద declare చేయాలని All India Irrigation Commission వారు recommend చేశారు Gulhati Commission కు పంపే నిమిత్తం మనము Central Government కు వ్రాసిన రిపోర్టులో కూడా 30" కంటె తక్కువగా rain fall వున్న ప్రదేశాలను scarcity areas క్రింద declare చేసి చూపించాము. అందుచేత మీరే declare చేసిన ఆ ప్రదేశాలపై యీ అదనపు పన్నులు ఎందుకని మా వాదన.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి.—Rainfall సంగతి ఎలాగవున్నా అసలు రైతులలో యీ మెట్ట వ్యవసాయం అంటె కొంత నిర్లక్ష్యం వుంది. 30" rainfall కంటె తక్కువగా వున్న రాయసీమలోని 4 జిల్లాలు, తెలంగాణాలోని మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలు, యింకా నెల్లూరు జిల్లాను యీ అదనపు

శిస్తు విధింపునుండి మినహాయిస్తే అసలు యీ శిస్తు భారాన్ని మోయడమే కష్టంగా వుంది కాబట్టి పూర్తిగా తీసివేయాలని చెప్పడానికి వీలు కలుగుతుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—మా వాదన అసలు శిస్తు తీసివేయాలని కాదు. యీ అదనపు శిస్తు ఎందుకు అని.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:—మనకు భూమి వున్నది. కాబట్టి శిస్తు చెల్లించాలనే justification వుంది. కేవలం వ్యవసాయం మీదనే కాకుండా యితర విధాలుగాకూడా లాభం తీయవచ్చును. ఉదాహరణకు సర్వే వున్నాయి వాటికి నీరు ఎక్కువగా అవసరం లేదు. వర్షాలు పడితేనే సర్వే వేయ్యాలన్న అవసరం లేదు ఒక బావి త్రవ్వి మొక్కలు పెంచగలం లేకపోతే తంగేడుచెట్లనుకూడా నిరర్థకంగా పోనివ్వకుండా లాభాలు చేస్తున్నారు. ఈ విధంగా భూమిని ఎన్నో విధాలుగా ఉపయోగించుకోవడానికి మానవునికి చాలా అవకాశాలు వున్నాయి వాటిని తప్పకుండా ఉపయోగించుకోవాలి. ప్రణాళికా కార్యక్రమ భారం మన నెత్తిన పడింది. దానిని జయప్రదంగా కొనసాగించడానికి మనము సర్వ ప్రయత్నాలు చేయవలసివుంటుంది నేను యిప్పుడు చెప్పిన విషయాలు general గా గౌరవ సభ్యులు మాట్లాడిన విషయాలకు జవాబుగా చెప్పాను. క్రొత్త విషయాలు నాకేమీ కనుపించడం లేదు. ఈ విషయాలన్నింటినీ మనం దృష్టిలో వుంచుకొని ప్రణాళికా కార్యక్రమాలు ముందుకు కొనసాగించుకోవాలంటె కొద్దో గొప్పో మనం అదనపు భారాన్ని వహించక తప్పదు. అంతేగాని ప్రభుత్వం ఏదో prestige కోసం మొండితనంగా, గుడ్డితనంగా ప్రవర్తించలేదు. అంతేకాదు గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఒకదానికొకటి సంబంధం కల్పించి చెప్పుతున్నారు Indebtedness వుంటె relief యివ్వడానికి ఎప్పటికప్పుడే ప్రయత్నాలు జరుగుతూనేవున్నాయి అంతేకాదు దానికి Debt Relief Act కూడా వుంది. కేవలం యిది ఒక్కటే కారణం కాదు మన దగ్గర reports వున్నాయి. Rural Indebtedness వున్నదా లేదా అని పరిశీలిస్తే వుందని మనకు తెలుసును. అలా గాని కేవలం, యీ indebtedness వల్ల వ్యవసాయంపై ఎక్కువ నష్టం వస్తోందని చెప్పడంకంటె యింకా వేరే కారణాలుకూడా వున్నాయన్నది మనంగమనించాలి అందరు సక్రమంగా తమ కుటుంబాలను పొదుపుగా నడుపుకుంటున్నారా అనే సంగతి ఆలోచించాలి. ఇష్టమువచ్చినట్లు ఖర్చుపెట్టుకుంటూ దురలవాట్లకు లోనైన కుటుంబాలు లేకపోలేదు. పూర్తిగా ఒకటే కారణమని అనడానికి వీలు లేదు తెలంగాణాలో వున్న prevention of fragmentation చట్టమును ఆంధ్ర ప్రాంతానికి కూడా వర్తింపజేయాలని ప్రయత్నం చేస్తున్నప్పుడు sub-divide చేసుకొనే అవకాశం కలుగజేయడం సరైన పద్ధతికాదని మనవి చేస్తూ, ప్రతిపాదించిన సవరణ లన్నింటిని withdraw చేసుకోవాలని కోరుతూ సెలవుతీసుకుంటాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, Agricultural income tax వసూలు చేయాలంటే రైతుల లెక్కలు లేక చాలా ఇబ్బందిపడుతున్నారు అన్నారు - మరి ఇప్పుడు వేసే అదనపు పన్నును వసూలుచేయడానికి ఏమి ఇబ్బంది పడరా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి — వారి శక్తిసామర్థ్యాలను చూసే ఈ పన్నులు వేస్తున్నాము కనుక ఇబ్బంది పడరు అనుకుంటాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — అధ్యక్షా, Agricultural Income tax గురించి హైదరాబాదు అనుభవాన్ని చెబుతూవచ్చారు. కాని మదరాసు గవర్నమెంటుకు ఇప్పటికి ఒకకోటి 30 లక్షల రూపాయల ఆదాయం వస్తున్నది. అస్సాంలో వసూలు చేస్తున్నారు. పంజాబులో వసూలు చేస్తున్నారు. చాలా states లో వసూలు చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఎక్కువ వసూలు కావడానికి, వసూలు కాకపోవడానికి కారణమేమంటే exemption limit ఎక్కువగా పెట్టి rate of payment చాలా తక్కువగా పెట్టడమే ఒక example చెప్పి Agricultural Income tax ఆచరణయోగ్యం కాదనకుండా, అది వేయడానికి serious గా ఆలోచిస్తారా ?

శ్రీ యస్ రామచంద్రారెడ్డి — ఆలోచన లేదండి పెద్ద Holdings ఉన్ననాడు ఆలోచన చేశారు. Ceiling Act వచ్చిన తరువాత అంతా పోయింది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — అధ్యక్షా, Ceiling Act మదరాసులో కూడా వుంది. అదిమాత్రం ఆచరణలో అన్నిచోట్ల వుంది.

శ్రీ యస్ రామచంద్రారెడ్డి — మనదగ్గర Coffee plantations గాని Tea plantations గాని లేవు. అక్కడ చాలా వున్నాయి.

శ్రీ కె యల్. నరసింహారావు — అధ్యక్షా, Minister గారు reply ఇస్తూ, ఇంతవరకు వసూలుచేయబడుతున్న 140 లక్షల రూపాయలు - కొంత పైవారికి మాఫీచేసి - మిగతా - అందరిమీద రుద్దుతున్నారనేది correct కాదని అన్నారు. Select committee సందర్భంలో వారు ఇచ్చిన లెక్కలు వున్నాయి - 'statement showing the anticipated additional revenue on Land Revenue'. దీనిలోని Item No 2 dry కి సంబంధించి మూడుకోట్ల ఆరులక్షల 15 వేల చిల్లర వసూలు అవుతుందని అన్నారు. Dry assessment as per settlement accounts- దీనిలో Sur-charge కు సంబంధించిందిగాని లేక Commercial crops tax కు సంబంధించిగాని ఏమీలేదు. దీనికి రెట్టింపు అయితే తప్పనిసరిగా వసూలు కావాలి కాని వారు చెప్పిందేమంటే commercial crops పై tax రు. 90 లక్షలు కలుపుకున్నట్లయితే ఇంకా అదనంగా వసూలు అవుతుందని, కాని Additional గా 2 కోట్ల 36 లక్షలు మాత్రము net income చూపించారు. ఈ రెండుకోట్ల 36 లక్షలను ఆ 3 కోట్ల ఆరులక్షల నుండి తీసివేస్తే స్పష్టంగా 70 లక్షల రూపాయల difference వస్తుంది. ఈ రు. 70 లక్షలు,

commercial crops tax special assessment 90 లక్షలు కలిపి, 160 లక్షల వరకు ఈరోజు వసూలు చేయబడుతున్నప్పుడు, కొంత రద్దు చేసినప్పటికి - వీనిని generalise చేసి క్రిందివారినుండి వసూలు చేయడానికి ప్రయత్నించడం అని కాదా ? లేకపోతే ఈ లెక్కలు అయినా incorrect అని వారు చెప్పాలి ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి .— లెక్కలన్ని సక్రమంగా వున్నాయి. ఎకరాలమీద base అయి అందరిమీద సక్రమంగా పన్ను పడుతుంది.

శ్రీ వి శ్రీకృష్ణ —ఈ ఆపధర్మ సూత్రాలను చూపించడం మంచిది కాదు. పన్నులు వేసే సందర్భములో (graded tax విషయంలో) Ceiling Act రావడంవల్ల అలాంటి అవకాశం లేకపోయింది. అంటున్నారు. మరి Ceiling Act వల్ల ఒకరికి ఒక్క cent భూమికూడా దక్కలేదని అంటున్నారు. అక్కడ అది సమాధానం ఇక్కడ ఇది సమాధానం. ఈరెంటికి సమన్వయం ఎట్లా కుదురుతుంది?

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి.—సమన్వయమంటె ఏమిటి ? ఉన్న పరిస్థితిని కప్పిపుచ్చుచున్నామా ? జనం బాగా పెరుగుతున్నారు. పెద్ద పెద్ద holdings అన్ని విభజన అయ్యాయి వేరు వేరు వ్యవసాయం పెట్టుకొంటున్నారు. ఇంత వరకు ఆంధ్రలో గాని తెలంగాణాలో గాని, మనుమళ్లు వ్యవసాయం చేస్తున్నప్పటికి తాతల పేరనే భూములు వుండినవి ఈ మధ్య ఈ Celing Act రావడంవల్ల భూములు ఎక్కడికక్కడ విభజన చేసుకున్నారు. దానికి ఏమిచేస్తాం ?

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—ఈ నాడు కాల్వలు మున్నగునవి వచ్చాయి, ఇరిగేషను సౌకర్యాలు వచ్చాయి. కాబట్టి రైతులకు చాలా బాగుంటుందనే అభిప్రాయంతో వున్నాము ఇందులో "In the case of wet land which is served by a Government source of irrigation, an additional assessment shall be levied and collected by the Government from the person liable to pay the assessment for each fasli year" అని ఉన్నది. అంతేగాకుండ ఇందులో షెడ్యూలో కట్టిచ్చారు. పైన చెప్పిన దానికి దీనికి విరుద్ధంగా వుందని చెప్పవలసి వుంటుంది. షెడ్యూలులో భవనాసి అనే చెరువు ఇచ్చారు. అది ఒంగోలు తాలూకాలో వుంది. ఇది రెయిన్ ఫెడ్ వాటరు సోర్సు, దీనిమీద మొత్తం అంతా ఆధారపడివుంది. కృష్ణ, గోదావరి ఆనకట్టలు కట్టినప్పుడు వాటికైన ఖర్చును, వచ్చే రిటరన్‌ను చూచుకుంటే లెక్క తేలుతుంది. బెటర్ మెంటు టాక్సు వేస్తున్నాము. ప్రభుత్వం డబ్బు ఖర్చుచేసి అభివృద్ధి

చేసింది కనుక ప్రభుత్వానికి కూడ కొంత డబ్బు రావాలన్నారు. కృష్ణా, గోదావరి డెల్టాలలోను, కె. సి. కెనాలు ప్రాంతంలోని ఇన్వెస్ట్ చేసినదానికంటె ఎక్కువ డబ్బు ప్రభుత్వానికి వచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పంటలన్నీ ఏ పరిస్థితులలో వున్నాయో ఆలోచించాలి. ఈ షెడ్యూలు చూచుకుంటే నీరు అందనివి చాలా వున్నట్లు తెలుస్తోంది. శ్రీకాకుళం మైనర్ రివర్ వర్క్సు. నాగావళి రైట్ కెనాల్, నారాయణపురం ఆనకట్ట-దీనికి యింతవరకు నీరు రాలేదనుకొంటున్నారు. కాని, దానినికూడ యిందులో చేరుస్తున్నారు. పోలవరం ఐలాండు స్కీము వచ్చిన తరువాత-దానిని కూడ చేరుస్తున్నారు. ఆత్మకూరు ట్యాంక్ ఏ జిల్లాలోదో వివరించలేదు. గుంటూరు జిల్లాలోని ఆత్మకూరు ట్యాంకును మేజర్ ఇరిగేషను క్రింద లెక్కకట్టారు. దానిని చేర్చలేదన్నారు. మంచిదే. జంగమహేశ్వరపురం చెరువులో మూడు నెలలకు సరిగా నీళ్లు ఉండవు దానికి వచ్చే catchment area చాలా backward area. వచ్చే నీరు సరిగా నాట్లువేసి పంట ప్రారంభించే సరికి ఆగిపోయే పరిస్థితి ఉంటున్నది. తుంగభద్ర ప్రాజెక్టు, tank-fed projects అన్నారు. క్రిందటి తడవ మంత్రిగారు వచ్చారని జ్ఞాపకం. తుంగభద్ర ఆయకట్టుదారుల సమావేశంలో నీళ్లు మాకు అందడంలేదు, tank-fed వాటికి అందడంలేదు, దెబ్బతింటున్నామని చెప్పారు. పైగా తుంగభద్ర low level channel లో ప్రారంభించిన ఆయకట్టు తక్కువ దానికే నీళ్లు తక్కువగా వుంటే వారిమీద పన్ను పెంచుతామంటే న్యాయంగా ఉంటుందా అని అడుగుతున్నాను. కర్నూలు కడప కాలువను ఈమధ్య బాగుచేసామని అంటున్నారు. ఎంతవరకు బాగుచేసారో చూడదలచుకుంటే, ఒకసారి ఎస్టిమేట్సు కమిటీ రిపోర్టు చూస్తే ఎంత ఖర్చుచేసి ఎంత దుర్వినియోగం చేసారో తెలుస్తుంది. వారిపై పన్నులు వేస్తున్నాము; సౌకర్యాలు ఇవ్వడంలేదు. అందుకు బాధ్యత వహించడం లేదు. కంభం చెరువులో వరుసగా రెండు సంవత్సరాలు నీరు లేకపోవడంవల్ల రిమిషన్ ఇస్తామా లేదా అని క్రిందటి ప్రభుత్వం ఆలోచించడం జరిగింది. ఇట్లాగే ఒక వరుసగా తీసుకుంటే షెడ్యూలు వచ్చినపుడు ఎక్కువగా discussion రావడానికి అవకాశం ఉంటుందని నా అనుమానం. విశ్వాసంగా, ధైర్యంగా నీరు వస్తాయనుకునే గోదావరి ఆనకట్ట, కృష్ణ ఆనకట్ట సిస్టములున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా రైతులు ముఖ్యమంత్రిగారివద్దకు రివెన్యూ మంత్రిగారివద్దకు వెళ్లారు. అక్కడ కొన్ని భూములకు 500 %, 600 % కూడా పడుతుందని, tail-end lands కు నీరు అందకపోయినా వేస్తున్నారని చెప్పారు. ఈ నడుమగా ఉద్యోగులు అక్కడకు వెళ్లి వారికి అనుకూలంగా వుండే పరిస్థితులు ఏర్పరుచుకుని దానికి కాలువ తీసుకుని వచ్చారు Political sufferers కు ఒకచోట స్థలం ఇచ్చారు. నీరు రాకుండా ఉండే పద్ధతిలో ఏర్పాటు చేసారు. కాని అది ఆయకట్టులో ఎప్పుడు చేరిందో వారుకూడా ఇచ్చుకోవలసిన స్థితి వస్తోంది. కృష్ణా ఆనకట్ట ఉంది. ఆనకట్ట సిస్టమ్, చెరువులు రెండింటికి వేస్తున్నాము అన్నారు. కృష్ణా ఆనకట్ట క్రింద ఇదివరకు కంటే కొంత బాగుపడవచ్చును. ఒకటి జ్ఞాపకం పెట్టుకోవాలి. కృష్ణా ఆనకట్ట రాక పూర్వం కృష్ణా జిల్లాలో దేవరకోట ఎస్టేటు

కింద వచ్చిన భూములు ఎట్లా వచ్చాయని ఆలోచిస్తే—పన్నులు ఎక్కువ వేస్తే పన్నులు చెల్లించలేక వదలిపెట్టి వెళ్ళిపోతే దేవరకోట సంస్థానంలో చేర్చు కున్నారు. నీరు వచ్చినపుడు ఉపయోగపడ్డది ఈ రోజున కూడా పన్ను ఎక్కువ వేస్తున్నారంటే వెనుకబడ్డ ప్రాంతాలలో నీరు ఎక్కువగా రానందువల్ల నష్టం జరుగుతున్నందువల్ల పన్ను చెల్లించకుండా వదలిపెడితే తక్కిన వారికి ఉపయోగ పడుతుందనే ఆలోచన చేస్తున్నారేమో అనే భయం మాకు లేకపోలేదు. సవరణ లలో కొన్ని ఉన్నాయి. షెడ్యూలు ఇందులో పెట్టడం న్యాయంకాదు. ఇందులో చాలా మార్పులు చేయవలసిన అవసరం ఉంది. షెడ్యూలును సెక్షన్‌లో ఒక భాగంగా పెట్టారు.

"Provided that the additional assessment together with the standard assessment or the land revenue assessment, as the case may be, payble in respect of such land shall in no case, be less than rupees twenty . . . . . " Minimum పెట్టడంవల్ల చాలా ప్రమాదమైన స్థితి ఏర్పడు తోంది. Minimum తీసివేయండి, Assessment ఇంత పర్సెంటేజి పెంచారు. దానితోబాటు minimum పెట్టడంవల్ల ప్రధానమైన లోపం వస్తోంది. Minimum పెట్టే సరికి పెంచిన percentage కంటె minimum కోసమై చాలా raise అయే పరిస్థితి వస్తుంది అందువల్ల పెంచే పన్ను at times 100 % మాత్రమే కాదు, 500 % వరకు వెళ్ళేపరిస్థితి వస్తోంది. ఇది ప్రభుత్వ లెక్కలవల్ల తెలుస్తుందని dissent లో ఇచ్చారు. Assessment ఇంతగా పెంచడం న్యాయం కాదు. పెంచిన తరువాత minimum పెట్టడం న్యాయం కాదు. "and shall in no case be less than rupees thirty, or exceed rupees thirty nine, per acre per fasli year in the case of double crop wet land" మేము కన్‌సెషన్ ఇస్తే చూడలేకుండా ఉన్నారని వారు అంటున్నారు. రు. 42లు నుంచి, రు. 39లు చేసాముకదా, సంతోషించరేమి అంటున్నారు. రు. 22 లు నుంచి రు. 20లకు తగ్గించారు కాబట్టి సంతోషించాలి అంటున్నారు. సామాన్యంగా పన్ను చెల్లించేవారిపై ఎక్కువచేసి దానిలో కొంచెం తగ్గించినందుకే సంతోషించా లంటే బిల్లునే పూర్తిగా తగ్గిస్తే ఎంత సంతోషిస్తామో ఆలోచించండి, మేము నిజంగా సంతోషించాలంటే basic గా bill మారినప్పుడే సంతోషించగలము కాని రైతాంగం మీద భారంవేసి సంతోషించాలనడం న్యాయం కాదు. "Provided that the additional assessment together with standard assessment or land revenue assessment . ." ఈ రెండింటిని కలపాలని కలి పిన వాటిమీద వేస్తే చాలా అన్యాయం అవుతుందని పర్సెంటేజి తగ్గించాలని కోరుతున్నాను. మొత్తం క్లాజునే ఉపసంహరిస్తే మరీ సంతోషం. ఉపసంహరించక పోతే మా అమెండ్‌మెంట్సు వరుసగా లెక్కవేస్తే ఆయా సందర్భాలలో చాలా ఇవ్వబడ్డాయి. కె. సి కెనాల్‌వారు వచ్చి అడిగారు. వారికి కొంత ఏరియా లోకలైజేషన్ ఇచ్చారు అందులో irrigated dry అన్నారు. అది దేనికిస్తుందో తెలియదు. Irrigated అనే పదం ఉంది కనుక అన్నింటిమీద వసూలుచేసే పరిస్థితి

రాబోతోంది. ఆరుదడి వర్గాలున్నాయి. కొంత నీరే ఇస్తారు; దానిపై వేస్తారు. ఆరుదడి అంటే water ఇచ్చిన dry crop. Blanket గా పర్సంటేజీ పెంచామని చెబుతూ minimum నిర్ణయించామని చెప్పడంలో అన్యాయం ఉంది. మొత్తం బిల్లు ఉపసంహరిస్తే సంతోషం. Percentage తగ్గించినా మంచిది. లేకపోతే కనీసం minimum అయినా drop చేయకపోతే చాలా ప్రమాదం వస్తుందని మనవిచేస్తున్నాను. Maximum తగ్గించాము కదా అంటే ఒకటి రెండు వస్తాయేమో, వివరాలు బోధపడడం లేదు కాని minimum తీసివేసి కావాలంటే maximum ఉంచండి, పైగా సీలింగ్ పెట్టారు. ఎక్కువ Categories ఆయకట్టుకు minimum పెట్టడం చాలా అన్యాయం. షెడ్యూలు చూస్తేనే వివరంగా బోధపడేటట్లు ఉంది. నక్కలగండి ఉంది. చాలమార్లు పత్రికలలో వస్తుంది. ప్రతి తడవా కొట్టుకుపోతూనే ఉందికాని నిలవడం లేదని వింటున్నాము కొట్టుకుపోయినాసరే వరసగా యిచ్చితీరాలనడం న్యాయం కాదు. సీతానగరం ఆనకట్ట సిస్టం శ్రీకాకుళం జిల్లాలో ఉంది. ఈ మధ్యనే ఎస్టిమేట్సు కమిటీలో వెళ్లడం జరిగింది నీరు అందడం లేదు. కాని ఆయకట్టు నిర్ణయించినప్పుడు అంతా యిచ్చుకోవాలన్నారు. water assessment లోకి తెచ్చారు కనుక శిస్తు యిచ్చుకోవాలంటారు నీరు లేనప్పుడు శిస్తు యిచ్చుకోవడం ఎట్లా? ఇప్పటివరకు ఆయకట్టు నిర్ణయమైనదికదా అని చెప్పారు. మా తాలూకాలో గురువుగాలను అనే ఊరుంది. దానిలో ఈ మధ్య betterment tax వేశారు. ప్రారంభించిన తరువాత మూడవ సంవత్సరం నుంచి వసూలు చేయాలంటే మొదటి సంవత్సరమే వసూలు చేశారు దానిమీద రివిన్యూ డిపార్టుమెంటుకి చెప్పడం జరిగింది. ముందు చెల్లించవలసిన దానిలో జమకట్టుకుంటామని చెప్పడం జరిగింది. ఒంగోలు తాలూకాలో భవనాని ప్రాజెక్టు ఉంది. దానిక్రింద లెక్కలు 1400 ఎకరాలు ఆయకట్టు ఉంటే సాగు అయేది 600 ఎకరాలు అయితే చాలా పెద్ద సాగు క్రింద లెక్కకట్టాలి. దానిక్రింద ఆయకట్టు నెల్లూరుజిల్లా సరిహద్దులో ఉంది. అది rain-fed చెరువు. దానిక్రింద 1400 ఎకరాలు ఆయకట్టు లెక్కవేసి 600 ఎకరాలకు నీరు యిస్తే 800 ఎకరాలు ఆయకట్టు క్రింద డిక్లేరు అయిఉంది కాబట్టి యిచ్చుకోవాలన్నారు. ఇదివరకు 7 రూపాయలు 8 రూపాయలు మధ్యలో ఉండేది యిప్పుడు 20 రూపాయలు పెంచుతామన్నారు. పంట పండకపోయినా పన్ను ఇచ్చుకోవాలి. ఇంగ్లీషులో ఒక సామెత జ్ఞాపకం వస్తోంది. చావు, పన్ను రెండూ తప్పవు చావు ఒకేసారివస్తుంది, పన్ను ప్రతిసంవత్సరం వస్తుంది. శ్రీ రామచంద్రారెడ్డి గారు ఒక మాట చెప్పారు. లాభం లేకపోతే ఎందుకు వదిలిపెట్టిపోలేదని.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— నేను ఎప్పుడు అనలేదు. బహుశా శ్రీ రామమూర్తిగారు అన్నారేమో. 300 రూపాయలు యిస్తాం అన్నా lease కు దొరకడంలేదన్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎవరు అన్నప్పటికీ అవతలవైపు నుంచి యీ మాటలు వినవస్తున్నవి. భరించలేకపోతే పొలంవదలిపెట్టి

ఎందుకుపోలేదని అడిగారు. ఒక ఉదాహరణ చెబుతాను. బ్రిటిషు ప్రభుత్వం ఉండి భరించలేక ఇండియాను వదలిపెట్టి పోయామా? నైజాం పరిపాలన ఉండగా భరించలేక హైదరాబాదును ప్రజలు వదలిపెట్టారా? ఇది మాతృభూమి కనుక ఇక్కడ ఉండి తీరాలి. చావో, బ్రతుకో యిక్కడే తేలాలి. చస్తే యిక్కడే చావాలి. కనీసం పారేసేవాళ్ళైనా ఉండరు. ఇంకొక చోటకు పోతే ఆపూట తిని అవతలగా పొమ్మనే వారు ఉండరు. పండినా పండకపోయినా ఎవరూ కదలలేని స్థితిలో ఉన్నారు. ఈ సంవత్సరం పండకపోతే ఇంకో సంవత్సరం పండుతుంది అనే ఆశ చావదు. చావూ, పస్తూ తప్పవు. రెండూ ఒకేసారివస్తే బాధే తీరిపోతుంది. పండుతుందనే ఆశతో జనం ఎదురు చూస్తారు ప్రస్తుతం నిస్పృహా స్థితికి యీ బిల్లు తీసుకువస్తున్నారు. అందువల్ల యీ క్లాజు వల్ల బాగా డబ్బు రావడానికి, లెక్కలలో పొరపాటు రావడానికి ఎంత చేయాలంటే అంతా చేయడానికి అవకాశం ఉంది కాబట్టి ఈ Sub-clause ను ఉపసంహరించుకోవడం చాల బాగుంటుంది. లేకపోతే minimum తీసి పారేయవలసిన అవసరముంది.

* శ్రీ ఎన్. ప్రసాదరావు (ఖమ్మం) :— అధ్యక్షా, ఈ క్లాజును మొత్తం తీసివేయాలని నేను కూడా సవరణ యిచ్చాను. అయితే ఈ బిల్లు మొత్తంగా మన వ్యవసాయాభివృద్ధికి దెబ్బకొట్టడానికి తయారవుతున్న పరిస్థితులలో ఇందులో ఉన్న ఒక క్లాజు మరో క్లాజుకంటె మించినదియైన విధముగా రైతాంగం మీద బరువు భారాలను వేయడం జరుగుతోంది. ఇందాక మూడవ క్లాజును శాసనసభ ఆమోదించింది. దానిని కనీసం వారు యిచ్చిన వాగ్దానం మేరకు కూడా 50 వంతులకు మించకుండా వేస్తామనే వాగ్దానాన్ని అనుసరించి యిచ్చిన సవరణకు వ్యతిరేకంగా వోటుచేయడం జరిగిపోయింది. Wet lands కి వచ్చేసరికి చాల ప్రమాదకరమైన 4వ క్లాజులో sub-clause (i) అంతకంటె అన్యాయమైన క్లాజు మాగాణి భూములకు సంబంధించినది ఉండదని అభిప్రాయ పడుతున్నాను. షెడ్యూలులో యిచ్చిన projects కి చెరువులకు, కాలువలకు కనీసం 20 రూపాయలు ఎక్కువలో ఎక్కువ యింకులో వ్రాశారు. ఇంకా ఉన్నవాటికి నూటికి నూరుపాళ్లు దీనిక్రింద పెంచడం జరుగుతుందని చెబుతున్నారు నూటికి నూరు పాళ్లు పెంచిన సందర్భాలలో minimum దాకా రాకపోతే minimum దాకా తీసుకు వెళ్లే పరిస్థితులున్నాయి. ముఖ్యంగా డెల్టా ప్రాంతాలలో 200 పాళ్లు, 300 పాళ్లు పెరుగుతాయని, మన శాసన సభలోనే రెండు పక్షాల సభ్యులు తెలియజేశారు. కృష్ణా గోదావరి డెల్టాకు సంబంధించిన భూములక్రింద తరాల్లో ఉన్న పరిస్థితులు అవన్నీ ప్రాజెక్టులకు సంబంధించినంతవరకు సభ్యులు చెప్పారు. షెడ్యూలులో వ్రాసిన మిగిలిన చెరువులను చూస్తే యిందులో క్రొత్తగా నిర్మించినవి ఉండవచ్చు, వాటిని షెడ్యూలులో వ్రాయడానికి రివిన్యూ మంత్రిగారు చెప్పిన ఒక కారణం Capital and Revenue accounts లో నమోదయిన ప్రాజెక్టులను చెరువులను షెడ్యూలులో వ్రాశామన్నారు. Capital and Revenue Accounts లో వ్రాసినంత మాత్రాన వాటిని మన షెడ్యూలులో ఎందుకు పేర్కొనాలో అర్థం

కావడంలేదు. Capital and Revenue accounts లో వారు వ్రాస్తే జమా ఖర్చులు maintain చేస్తే రైతాంగానికి ఆ పరిమితిలో ఆదాయం వస్తుందనుకోవడం ఏమాత్రం వాస్తవమైన పరిస్థితికాదు. మాగాణి భూములకు సంబంధించి అనంతరామన్ కమిటీ ఇచ్చిన రిపోర్టుకు ఈబిల్లులోని సెక్షనుకు సంబంధం లేదని చెప్పదలచుకొన్నాను. Land Revenue structure ను rationalise చేయడానికి పరిశీలించి ఒక రిపోర్టును ఇవ్వమని ఒక కమిటీని నియమించారు. ఒక ముఖ్యమైన బిల్లును ఇక్కడ ప్రవేశపెట్టేముందు ఆ కమిటీ రిపోర్టును పరిశీలించడం ప్రభుత్వముయొక్క కనీస బాధ్యత అదికూడ దృష్టిలోకి తీసుకొనలేదు. నీటి తిరువా, మెట్ట శిస్తును విడదీయాలని అనంతరామన్ కమిటీ రిపోర్టు ఇచ్చినది ఆంధ్ర ఏరియాలో వేరుగా వుంది. తెలంగాణాలో మాత్రము కలిసివుంది భూసారాన్ని బట్టి, నీరు వచ్చే sources ను దృష్టిలో పెట్టుకొని భూమి శిస్తు నిర్ణయించమని స్పష్టము చేయబడినది. తరాలను బట్టి తరిరేటు నిర్ణయించేదానికి table ఇవ్వడం జరిగింది ఏయే భూములకు ఏవిధముగా విధించాలనేది ప్రభుత్వానికి సూచించారు. In Andhra under Class I alluvial clay soil comes. Under Class II alluvial loam comes. There are no such soils in Telangana. There are major projects and tanks under 'A' fed by channels from the projects which supply water throughout the year except during closure for repairs. ఇది class I భూములకు సంబంధించి మంచి ఒండు భూములున్నచోట ఎకరానికి maximum rate రు. 17-8-0 నిర్ణయించాలని చెప్పాము. అటువంటి భూములు తెలంగాణాలో లేవు అని చెప్పారు ఇదిగాక dry assessment రు. 2 లో రు. 3 లో వుండవచ్చు. మొత్తము రు. 20 లకు మించకూడదు అని స్పష్టము చేశారు కాని medium size projects క్రింద ఎకరానికి రు. 15 లు నిర్ణయించారు. River Channels, 200 ఎకరాలలోపు వున్న tanks క్రింద రు. 12 లు నిర్ణయించారు. ఎంత సారవంతమైన భూములయినప్పటికి 8 మాసాలలోపు నీరు వచ్చే భూములకు రు. 6 లు నిర్ణయించారు. తెలంగాణాలో తోటలకు సంబంధించి 14 అణాలు మించివున్న భూములకు మాత్రమే రు. 15 ల వరకు శిస్తు వేయవచ్చునని అన్నారు. అవి కూడ మంచి నీటి వనరులు కలిగి వుండాలని చెప్పారు. తెలంగాణా ప్రాంతములో నిజాము సాగర్ ప్రాజెక్టు కూడ దీనిలోకి వస్తుందో రాదో చెప్పలేము. Rationalisation ప్రకారం capital and revenue account లో వుండె రు. 20 ల నుంచి రు. 26 ల దాక పెంచవచ్చునని చెప్పారు. మొదటి తరము భూములు 12 మాసాలు నీటి వసతివున్న భూములకే రు 17-8-0 మించ కూడదన్నపుడు ఒక షెడ్యూలు పెట్టి దానిలో 69 ప్రాజెక్టులు చేర్చి దాని క్రింద రు 26 ల వరకు వేయదలచు కొన్నాము నూటికి నూరుపాళ్లు బరువు మోయాలని చెప్పడం చాల అన్యాయమని మనవి చేస్తున్నాను. తెలంగాణాలో ఇప్పుడే చాల ఎక్కువ వన్ను వుందని సుందరయ్యగారు చెప్పడం జరిగింది. అనంతరామన్ కమిటీ రిపోర్టులో ఇటువంటి అంశమే వుంది. The comparison of the rates of wet assessments in Andhra and Telangana areas reveal that the rates of the assessments

in Telangana are somewhat higher even though the yields are lower. ఆ schedule లో వున్న ప్రాజెక్టులన్నీ మొదటి తరగతిలోకి వస్తాయా అని అడుగుతున్నాను. మా జిల్లాలో వైరా ప్రాజెక్టు వుంది. ఇక్కడ రైతులు దివాలా ఎత్తడం తప్ప బాగుపడ్డము ఎక్కడా లేదు. 3 సంవత్సరాల కొకసారి గారంటీగా పంట fail అవడం, మిగిలిన రెండు సంవత్సరాలు పంటలు సరిగా పండక దివాలా ఎత్తి రుణాలు చేసిన డబ్బును తీర్చుకొనడము జరుగుతోంది అక్కడ రైతాంగం ఏమాత్రం అభివృద్ధి చెందడం లేదు. అటువంటిచోట్ల ఈ అదనపు భారాన్ని భరించాలని చెప్పడము న్యాయము కాదు. Arbitrary గా irrational గా రెట్టింపు చేయదలచుకొన్నాము. నూటికి నూరు పాళ్ళు వేయ దలచుకొన్నాము capital and revenue account లో వుంది కాబట్టి వెయ దలచు కొన్నాము అని చెప్పడము ఏ మాత్రము న్యాయముగా లేదని మనవి చేస్తున్నాను వెనుక పడిన ప్రాంతాలలో వున్న రైతాంగానికి, డెల్టా ప్రాంతాలలో వున్న క్రింది తరము భూములు కల్గిన రైతులకు ఈ సెక్షను గొడ్డలిపెట్టుగా వుంది ఈ సెక్షనును అమలు చేస్తే అనంతరామన్ కమిటీ నిర్ణయించిన రేటు కంటె దాదాపు 4, 5 రేట్లు ఎక్కువ పెరగడము జరుగుతుంది ఖమ్మం జిల్లాలోని పాలేరు, వైరా, సింగభూపాలం, బేతుపల్లి ఈ చెరువులు ఈ Category లోకి వస్తాయని Schedule లో వ్రాయడము జరిగింది. ఈ నాలుగు సంగతి నాకు బాగా తెలుసు. సరాసరిని ఎకరానికి 10 బస్తాలకన్న ఎక్కువ పండదు. అటువంటి పరిస్థితులలో ఈ నాలుగంటిని మొదటి తరగతిలో చేర్చడం అన్యాయం. కాబట్టి ఈ section ను ఇందులోనుంచి తీసివేయాలని లేకపోతే ఖమ్మం జిల్లాకు సంబంధించిన ఈ నాలుగు చెరువులను అయినా మిన హాయించాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ మురళీధర రెడ్డి.— అధ్యక్షా! నేను ఈ clause ను support చేస్తూ కొద్ది మార్పులు చేయాలని కోరుతున్నాను. వరంగల్లు జిల్లాలో ములుగు తాలూకా చాలా వెనుకబడిన ప్రాంతం. అక్కడ 60 % ట్రైబల్ పీపుల్ వున్నారు. అక్కడి సమితి ప్రెసిడెంటుగా నేను ఉన్నాను. మా తాలూకాలో మూడు పెద్ద చెరువులు వున్నాయి, రామప్ప, లక్నావరం, పాకాల అని. జనగాంలో అర్జునపట్ల చెరువు వుంది. వీటన్నింటిని first class source క్రింద చేర్చినట్లు వుంది. వీటిని second class source క్రింద చేరిస్తే బాగుంటుంది. అది వెనుకబడిన ప్రాంతం కావటం వల్ల అక్కడ 1955 సంవత్సరం నుండి special schemes వేశారు. పూర్వం ఎకరానికి 2, 3 బస్తాలు పండితే 5, 6 సంవత్సరాలనుండి 8, 10 బస్తాలు పండుతున్నది. 5, 6 సంవత్సరములనుండి రామప్ప, లక్నావరం, పాకాల చెరువుల క్రింద వున్న ఛానల్స్‌ను repair చేయాలని P. W. D. వారిని కోరు తున్నప్పటికీ వారు చేయటం లేదు. వాటిని repair చేయకుండా అక్కడ 100 % పన్ను పెంచటం అంటే అన్యాయం చేసినట్లే అవుతుంది. అక్కడ ఛానల్స్ బాగుచేసిన తరువాత, Water security కల్గచేసిన తరువాత డెవలప్ మెంటు వర్క్సు పూర్తిచేసిన తరువాత tax పెంచినా ఫరవాలేదు. అక్కడ

సెటిల్ మెంట్ జరిగి 15 సంవత్సరాలు అయినది. ఇదివరకు 6-4-0 వుంటే ఇప్పుడు 12-0-0 వుంది దానిపై 100% అంటే ఎక్కువ అవుతుంది. ఈ సంవత్సరం రివైజ్డ్ సెటిల్ మెంట్ జరుగుతున్నది. అందువల్ల ఆ ప్రాంతంలోని మూడు చెరువులను second calss sources క్రింద చేర్చాలని కోరుతున్నాను. ఇప్పుడిప్పుడే అక్కడ education పెరుగుతున్నది యింకా ఎన్నో అభివృద్ధి జరుగవలసివుందికనుక ఆ చెరువులను రెండవకేటగిరిలోచేర్చాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. శ్రీనివాసరెడ్డి.— అధ్యక్షా! షెడ్యూల్ లిస్ట్ లో మా జిల్లాకు సంబంధించి 7 ప్రాజెక్టులను చేర్చారు ఈ 7 ప్రాజెక్టుల గురించి మంత్రిగారికి తెలుసో తెలియదో మరి అసిఫ్ నగర్, మూసి ప్రాజెక్టు, దింగి ప్రాజెక్టు, పెండ్లిపాకల, ఊట్కూరు ప్రాజెక్టులను వీటిలో చేర్చారు అసిఫ్ నగర్ ప్రాజెక్టు క్రింద 15 చెరువులు వున్నాయి. ఆ చెరువులన్నిటికీ అసిఫ్ నగర్ ద్వారానే నీరు అందుతుంటి కనుక అవన్నీ 1st class sources క్రింద వస్తాయని చేర్చటం జరిగింది. మూసినది విషయం చూస్తే దానిలో ఆగష్టు నెలలో తప్ప floods రావు. దానిలో ఎక్కువ కాలం నీరు వుండదు అసిఫ్ నగర్ ప్రాజెక్టుముందు తుమ్మలగూడెం చెరువును నింపుతుంది దానికి గ్యారెంటీగా నీరు అందిస్తుంది. మిగిలిన చెరువులన్నీ సగం నిండటమో లేక నిండకపోవటమో జరుగుతుంది. గత 15 సంవత్సరాలనుండి అలాగేవున్నది. మనం వెడుతుంటె అసిఫ్ నగర్ ద్వారా నిండే చెరువు కట్టందూరువద్ద కన్పిస్తుంది అది ఎప్పుడు ఎండిపోయి వుంటుంది, దానిని కూడా దీనిలో చేర్చారు ఆ తరువాత పానగల్లు చెరువు వుంది. అది పదిహేను సంవత్సరాలకు ఒకసారి కూడా నిండదు దాని క్రింద వున్న వన్నీ చౌట భూములే. ఎకరానికి 5, 6 బస్తాల కంటే ఎక్కువ పండదు. దానిని కూడా 1st class source క్రింద చేర్చారు అక్కడి రైతుల గోళ్లూడగొట్టి 20 నుండి 26 రూపాయలవరకు వసూలుచేయటానికి ప్రభుత్వం పూనుకొంటున్నది. అదే విధంగా పాఅలి గౌరారం ప్రాజెక్టువుంది. అది మూసినది నుంచి వచ్చే కాలవ ద్వారా నిండుతుంది. దానిలో ఆగష్టులో కాని నీరురాదు. అప్పుడే అక్కడ సేద్యం ప్రారంభిస్తారు. అక్కడకూడా భూములన్నీ చౌట భూములే. దానిని కూడ 1st class source క్రింద చేర్చారు మూసినదిలో నీరులేదు నేను ఈ మధ్య చీఫ్ ఇంజనీరును కలిస్తే 'నన్నేంచేయమంటారు ప్రాజెక్టులో నీరు లేదు. ఇక 4, 5 రోజులకంటె ఎక్కువగా నీరు ఇవ్వటానికి సాధ్యంకాదు' అని చెప్పారు. అయినా దానినికూడా 1st class source గా చేర్చారు. దానిక్రింద 36,000 ఎకరాలు సాగవుతుందని వ్రాశారు. 16 వేల ఎకరాలకు నీరు అందితే గగనం అవుతున్నది. గత నాల్గు సంవత్సరాల నుండి చూస్తున్నాను, తొలకరి నీరు ఇచ్చినట్లుగాలేదు. చీఫ్ ఇంజనీర్ చెప్పిన దానిని బట్టి 4 రోజుల తరువాత ఏమిచేయాలని రైతులు ఆందోళన పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో మూసినదిలో నీరు వాడుకొన్నంత ఎక్కువగా ఏ నది నీటినీ వాడుకొనటంలేదు. మూసిపైన 25 ఆనకట్టలు వున్నాయి. ఈ అన్నిచోట్ల సేద్యం అయిన తరువాత నీరుమిగులు తుందనే ఆశలేదు. జనగాంకు పాలేరు నుండి నీరు వస్తే తప్పలేకపోతే లేదు. మూసివల్ల దానికి ప్రయోజనంలేదు. అక్కడ వారు ఎంత కష్టపడి కనగల్లు

వాగును త్రవ్వుకొన్నారు. దానిక్రింద వేయి ఎకరాలు లోపే సేద్యం అవుతుంది. కనగల్లు నుండి చిన్న కాలువ త్రవ్విన పాపాన దానిని కూడా 1st class source క్రింద చేర్చటం జరిగింది. భీమనపల్లి ప్రాజెక్టు క్రింద 7 వందల ఎకరాలకంటే ఎక్కువ సేద్యంకాదు. అక్కడ సమయానికి నీరురాదు. గత 15 సంవత్సరాల లెక్కలు తీస్తే ఎప్పుడు ఎంత నీరు లభించినదీ తెలుస్తుంది. కాని వాటన్నింటిని గమనించక అన్నిటిని 1st class sources క్రింద చేర్చటం అన్యాయం. ప్రతి M.L.A, ప్రతి నాయకుడు ఎవరితాలు కాలోని వాటిని 1st class sources నుండి తీసేయమని 2nd calss sources నుంచి తీసివేయమని చెబుతున్నారని మంత్రిగారు చెప్పారు. ఒక వైపు తమ ప్రాజెక్టుల విషయం వచ్చిననప్పుడు మినహాయించమని చెబుతూ, రెండోవైపున ఈ క్లాజును బలపరుస్తున్నామని చెప్పటం విచారకరం. నేను చెప్పిన 7 ప్రాజెక్టులను వాస్తవ పరిస్థితులలో దృష్టిలో పెట్టుకొని - మా జిల్లా మా తాలుకా అని కాకుండా-10, 15 సంవత్సరాల క్రితం నుండి కూడా వీటి పరిస్థితులను పరిశీలించి వాటిని 1st class sources నుండి తొలగించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ యస్. ఆర్. దాట్ల (అత్తిలి) — అధ్యక్షా, ఈ క్లాజు చాలా అన్యాయంగా ఉన్నదని నేను అభిప్రాయ పడుతున్నాను. 11 సంవత్సరాలు దాటిన ప్రతి మనిషికి అతడు 80 పౌండ్లు ఉన్నా, 200 పౌండ్లు ఉన్నా బస్సులలోను, రైల్వేలోను ఒకటే టికెట్లు, అజీర్ణపోటుకి, ఆకలిసుంటకి ఒకే మందు అన్నట్లు ఇప్పుడు విధించిన పన్నులు తరతమ భేదాలు లేకుండా అందరి మీద ఒకేరకంగా పడుతున్నవి. ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలు అలా ఉంచి, గట్టిగా బల్లగుద్ది ఈ బిల్లును బలపరుస్తున్నామని మాట్లాడిన కాంగ్రెసు మిత్రులు చెప్పింది ఒకసారి మనం గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. మా జిల్లాకు చెందిన రంగరాజుగారు ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నామని చెప్పుతూ "మా ప్రాంతంలోని (Tail-end) టెయిల్ ఎండ్ పల్లపు భూములకు ఈ హెచ్చింపు వర్తించినచో చాలా అన్యాయమని భావిస్తున్నాను" అన్నారు. అలాగే కృష్ణంరాజు బహదూరుగారు సమర్థిస్తున్నట్లు మాట్లాడుతూ తుని ప్రాంతంలోని వర్ర భూముల విషయం మాట్లాడుతూ చాలా అన్యాయమని చెప్పారు. టెయిలెండ్ భూములకు నీరు అందడమే ప్రతి సంవత్సరం సమస్యగా ఉన్నదని మంత్రిగారు కూడ అంగీకరిస్తున్నారు. అసలు కాల్వ మొదట ఉన్న భూమికి, చివర ఉన్న భూమికి ఎంతో తేడా ఉన్నదని కూడ మంత్రివర్యులు అంగీకరిస్తారు. తుని, కాకినాడ టెయిలెండ్ భూములు, మా జిల్లాలోని నర్సాపురం, ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం తాలూకాలోని టెయిలెండ్ భూములు కృష్ణా జిల్లాలోని కైకలూరు, దివి తాలూకాలలోని టెయిలెండ్ భూములు, గుంటూరు జిల్లాలోని రేపల్లె తాలూకాలోని టెయిలెండ్ భూములు మూడు సమాన లక్షణాలు కలిగి ఉన్నవి. ఈ టెయిలెండ్ భూములు ముంపుకు ముందు, ఊడ్పుకు వెనుక ఉంటాయి. అనగా ముంపు వచ్చిన తర్వాత ఊడ్పు చేస్తారని అర్థం. నీరు అదనుకు లభించదు. మా జిల్లాకు సంబంధించినంత వరకు సెప్టెంబరు ఆఖరువరకు కూడ ఊడ్పులు పూర్తికావు. ఇతర చోట్లలో జూన్ 15 తేదీలోపలే పూర్తి అయిపోతాయి. ఈ టెయిలెండ్ భూములలో ముందు

ఊడ్పులు చేయుటకు నీరు ఉండదు. ఒకవేళ ఊడ్పులు చేసినా ముంపువచ్చి పోయిన తర్వాతనే ఊడ్పులు చేయాలి రెండవసారి చేయాలన్నచో వ్యయ ప్రయాసలు ఎదుర్కోవలసి వస్తుంది. నారు దొరకడం కష్టం ఇతర ప్రాంతాల నుండి తెచ్చుకోవాలన్నచో ఎంతో ఖర్చుఔతుంది ఆలస్యంగా ఊడ్పులు జరిగినచో ఉత్పత్తి తగ్గిపోతుంది ఇక భూసారాన్ని పోల్చినచో తక్కిన భూములకు ఈ భూములకు ఎంతో తేడా వుంది. రెండవ పంటకానీరు అందదు. అనగా (1) ముంపు (2) నీరు అందక పోవడం (3) భూసారమూ అవి వట్టి భూములు (4) వ్యవసాయ ఖర్చులు ఎక్కువగా వుంటవి ఈ భూములలో పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక్కొక్క ఎకరానికి మొత్తం ఖర్చులు 188 రూ॥ లు ఔతవని వారు చెప్పారు. కాని నా అనుభవం ప్రకారం 220 రూ॥లకు తక్కువ కాదు. అలాగే gross income 330 రూ॥లు వేశారు కాని ఆ విధంగా ఐనచో బస్తా ఒకటికి 25 రూ. వేసుకున్నా 14 బస్తాలు పండాలి. ఇప్పుడు 4,6 బస్తాలు పండడం కష్టమైన ప్రాంతాలు కూడ ఉన్నవి. కాబట్టి బస్తా 30 రూ॥ల ప్రకారం వేసుకున్నా gross income 120 రూ॥ల కంటె ఎక్కువరాదు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఎకరానికి ఖర్చులన్నిపోను 23 రూ॥ల కంటె ఎక్కువ మిగలదు. ఇక టెయిల్ ఎండ్ భూముల విషయం చెప్పక్కరలేదు. కాబట్టి తొమ్మిదవ, పదవ పదకొండవ తరాలను ఈ క్లాజులో చేర్చడం చాలా అన్యాయం టెయిల్ ఎండ్ భూములలో పంట సవ్యంగా పండదని, పండినా చాలా తక్కువ ఫలసాయం ఉంటుందని అందరికి తెలుసు అంతేగాక నీటి గ్యారంటి కూడ లేదు. ఇక గోదావరిలో మెరక వస్తున్నది. నీరు తక్కువగా ఉంటున్నది. ఆనకట్ట కడుతారా, లేక తలుపులు ఎత్తు పెంచుతారా అంటే అదీ కూడ మూడవ ప్రణాళికలో సాధ్యం కాదనీ, నాల్గవ, లేక ఐదవ ప్రణాళికలో గాని సాధ్యం కాదనీ తెలుస్తున్నది కాబట్టి టెయిల్ ఎండ్ భూములకు ఇప్పట్లో నీటి సరఫరాకు గ్యారంటీ ఇచ్చే అవకాశం లేదు పోనీ dainage system బాగుచేసి మురుగు నష్టం లేకుండా కాపాడు కొనుటకు మురుగు నీటి స్కీము ఏమైనా ఉన్నదా అంటే ఉన్న drainage sectionను కూడ తీసి వేశామని నిన్ననే మంత్రిగారు చెప్పారు. కాబట్టి నీటితోపాటు మురుగు గ్యారంటి కూడ లేదు. అందువల్ల టెయిల్ ఎండ్ భూములను ఇతర భూములతో జత పరచడం చాలా అన్యాయం. ఈ విషయాలన్నింటిని మంత్రి వర్యులు కూడ కాదనరు. కాని అధికశిస్తు మాత్రం యథా ప్రకారం వేస్తున్నారు. ఇది ధర్మం కాదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గోపిడి గంగారెడ్డి (ముధోల్) — అధ్యక్షా! సిరాలా ప్రాజెక్టు మహారాష్ట్రలో ఉండుటవల్ల దానిక్రింద వరి పండదు, దీనిక్రింద light irrigation మాత్రమే చేస్తున్నారు. మే, జూన్ లలో మాత్రమే నీరు వాడుతారు దీనిక్రింద కాంబోడియా ప్రత్తిమాత్రమే పండుతున్నది. దీనిని రెండువ షెడ్యూలులో పెట్టారు. కాబట్టి దానిని మార్చి ఇతర మామూలు వాటి క్రింద చేర్చాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య (ఎఱ్ఱగొండ పాలెం):— అధ్యక్షా! when Rome is on fire Nero is fiddling అన్నట్లుగా, కొంతవరకు రైతాంగం, ఆయా ప్రాంతాలలో వర్షాలు లేక అల్లాడుతూ ఉంటె, మనం యిక్కడ కూర్చుని, రైతులమీద ఏమేరకు పన్నులు వేయాలని ఆలోచిస్తున్నాము. మాగాణి ప్రాంతాలమీద పన్నులు పెంచడానికి water sources ను classification చేసి, ఒక షెడ్యూలును ఏర్పాటు చేశారు. Guaranteed water source ఉన్నప్రాంతాలను మొదటి కేటగరీలోనికి తీసుకొన్నారు. సంవత్సరంలో 5 నెలలనుండి 8 నెలలవరకు నీరుఉండే ప్రాంతాలను రెండవ కేటగరీలోనికి తీసుకొన్నారు. మూడుమాసాల నీరుఉండే ప్రాంతాలను మూడవ తరగతి క్రింద నిర్ణయించారు అసలు ఈ నిర్ణయాలు చేయుటకు ప్రాతిపదిక ఏమిటి? ఆయా ప్రాంతాలలో పడే వర్షప్రాతాన్నిబట్టి, perennial water sources ను బట్టి ఈ విభజనలు జరుగవలసి ఉంటుంది. అలా వాటిని లెక్కలోనికి తీసుకొనకుండా, చేసే నిర్ణయాలు ఏమాత్రం సక్రమమైనవి కావని చెప్పవలసి వస్తుంది ఈ classification ఏవిధంగా జరిగిందీ అంటె, అధికార్లు యిచ్చిన అంకెలు, P W D ఇంజనీర్లు యిచ్చిన అంకెల ఆధారంగా జరిగిందని ప్రభుత్వం అంటోంది, ఈ అధికార్లకు ఈ అంకెలు తహశీల్దార్లు, కరణాలు సప్లయి చేశారు. ఈవిధంగా తయారుచేసిన లెక్కలు unscientific, irrational అని చెప్పవలసి వస్తుంది ఈ వర్గీకరణకు ఒక ప్రాతిపదిక అంటూ లేదని చెప్పవలసి ఉంటుంది. ఉదాహరణకు నా నియోజకవర్గంలో తిప్పాయిపాలెం చెరువు మీద కట్టిన ప్రాజెక్టును, షెడ్యూలు ఒకటిలో చేర్చారు. ఆ ప్రాజెక్టుమీద గత పది సంవత్సరాలలో కనీసం రెండు సంవత్సరాలైన గ్యారంటీగా పండిన పంట ఉన్నదా అని అడుగుతున్నాను. క్రింది అధికారులు యిచ్చారుకదా అని, దానిని షెడ్యూలు ఒకటిలో చేరుస్తే రైతులు ఎంత కష్టపడవలసి వస్తుందో ఊహించలేము. అలాగే షెడ్యూలులో చేర్చిన 79 ప్రాజక్టుల పరిస్థితిని ఆలోచించకుండా, అర్థంచేసుకోకుండా, చేర్చడం జరిగిందని వీటిని సరిచేయవలసిన పరిస్థితి ఉన్నదని, మనవి చేస్తున్నాను. అలాగే రాచెర్ల చెరువు ఉంది అందులో సంవత్సరంలో ఎనిమిది నెలలు నీరు ఉంటుందని చెప్పారు గతపది సంవత్సరాల చరిత్రలో ఒక్కకారు పంటయిన, ఆ చెరువుక్రింద సరిగా పండిందేమో పరిశీలించవలసినదిగా కోరుతున్నాను. గత రెండు మూడు సంవత్సరాలుగా పైరు ఎండిపోయింది. ఎనిమిది మాసాలు ఆ చెరువులో ఎలా నీరు ఉంటుందో అర్థంకాదు. దానిని మొదటి వర్గంలో చేర్చడం చాలా అన్యాయం అలాగే దువ్వలేరు ప్రాజెక్టు ఉన్నది. అది కేవలం వర్షపాతం మీద ఆధారపడింది. మా తాలూకాలో సగటున 22, 25 అంగుళాల వర్షపాతంకంటె ఎక్కువ పడదు మహా ఎక్కువగా ఎప్పుడైనా పడితే 30 అంగుళాల వర్షం కంటె పడదు అదేరీతిగా త్రిపురాంతకం చెరువు ఉన్నది. అదికూడ అంతే! దానినికూడ షెడ్యూలు ఒకటిలో చేర్చారు. వీటన్నిటిని ఏ ప్రాతిపదికమీద, ఆ షెడ్యూలులో చేర్చారో అర్థంకాదు. అందుచేత ఆ classification ను మార్చుట అవసరం. అలాగే 5 మాసాలు 8 మాసాలు నీటి సోర్సులో మార్కాపురం తాలూకాలో 108 చెరువులను చేర్చారు. ఇవి

అన్ని 9 రూపాయలు 15 రూపాయలు పన్నులు క్రింద వస్తవి. ఆ భూముల యొక్క తాహతు, నీటి వనరులయొక్క తాహతు తెలుసుకోకుండా 9, 15 రూపాయలు పన్ను వేయుట సమంజసంకాదు. అలాగే మేడిద చెరువు విషయంలోకూడ దేవరాజ గుట్ట చెరువునుకూడ ఈ రెండవసోర్సులోనే చేర్చారు. చెరువులలో ఉండే నీరు ఎంతో, ఆ ప్రాంతాలలో పడే వర్ష పాతం ఎంతో, అక్కడి Perennial water sources ఉన్నదీ లేనిదీ తెలుసుకోకుండా, classfication చేయుట న్యాయంకాదు. అలాచేయుట శుద్ధ పొరపాటు. అందుచేత దీనిని తిరిగి పరిశీలించాలని కోరుతున్నాను ఏ చెరువులు ఏ వర్గీకరణ క్రిందకు వస్తుందో ఆలోచించకుండా వర్గీకరణలు చేయుటవలన, రైతులపై భారంవేసినట్లు అవుతుంది. అలాచేయుటవలన వ్యవసాయం దెబ్బతిని పోతుంది. మనరాష్ట్రం, దేశం కేవలం వ్యవసాయంమీద ఆధారపడినది. దానికి దెబ్బతగులుతే, దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుంది అందుచేత వర్ష పాతాన్ని దృష్టిలో పెట్టుకుని Rational basis మీద classification జరుగాలని కోరుతున్నాను అలాచేయకపోతే అన్యాయం అవుతుంది. రైతుకు దెబ్బతగులుతుందని మనవిచేస్తు శలవుతీసు కుంటున్నాను

మిస్టర్ డిప్యూటి స్పీకర్ —ఈక్లాజుకు ఉన్న ప్రభుత్వ అమెండుమెంట్లను, 3,4 ను రామచంద్రారెడ్డిగారు ప్రతిపాదిస్తున్నారా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి —అమెండుమెంటు నెం. 4 ను యిప్పుడు ప్రతిపాదిస్తున్నాను Sub-clause వచ్చినప్పుడు మూడవ సవరణను ప్రతి పాదించవచ్చు.

Mr. Deputy Speaker--You are now moving amendment No. 4.

Sri N. Ramchandra Reddy:—Yes Sir, Iam moving amendment No. 4.

Sir, I beg to move:—"In item (i) after the words" "from any Government source of irrigation specified in the schedule," insert the words, 'or from any tank fed by such source.'

Mr. Deputy Speaker—Amendment moved.

Sri P Sundarayya —This is an amendment to sub-clause (1) of Clause 4.

శ్రీ యన్ రామచంద్రారెడ్డి— అందరికి సర్క్యులేటు చేశాము.

Sri P. Sundarayya :— This is only an amendment to Sub-Clause (1) of clause 4

Mr. Deputy Speaker :— Item No. 3 will be moved separately.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి — అందరికి circulate చేశాము.

Mr. Deputy speaker :— Well, there is time. There are a number of names here both this side and on that side. So, I will have to restrict it. I have allowed it in the beginning.

Sri P. Sundarayya :— But our understanding is that Congress Members are not going to speak.

Mr. Deputy Speaker :— Their names are here.

Sri P. Sundarayya :— I do not object. Our understanding is that since they are out to support all these things, it is the opposition that has to speak and offer their suggestions and other things.

Mr. Deputy Speaker :— Anyway they have given their names. Let them speak

Sri P Sundarayya :— But then time has to be extended. It cannot be finished before 4th afternoon if the Congress Members also start participating. They cannot sit on our time Then 4th evening also we have to sit.

Mr. Deputy Speker .—Well, let us see. Yes, Mr. Bali Reddy, Garu. . . . .

Sri P Sundarayya :—I am not restricting the Congress Members. Our understanding is that when we are taking clause by clause discussion

Mr Deputy Speaker :—They are taking only one or two minutes.

Sri P Sundarayya :—Let them take one minute or two minutes. It may be ten minutes. I do not restrict them. Let them speak for one hour But if they start restricting our time, then we will have to continue on the 4th afternoon also.

సి. హెచ్. బాలిరెడ్డి (పులివెందల):— అధ్యక్షా, మెట్ట ప్రాంతం నుంచి తడి ప్రాంతానికి వచ్చాం. వర్షం కూడా వస్తున్నది. ఇది శుభ సూచకం. నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. మాకు సమీపంలో వున్న చోళ్లేరాయ తాలూకాలోని యల్లవరం చెరువును యీ 8 months water sources schedule లో చేర్చారు. ఆ విధంగా చేర్చి 100 % levy వేస్తున్నామని అన్నారు. ఈ ఎల్లవరం చెరువుకు చిత్రావతి నదినుంచి నీరు రావాలి. ఈ చిత్రావతీ నది సంవత్సరంలో 2/3 భాగం ఎప్పుడూ ప్రవహించింది అని చెప్ప డానికి ఆధారాలు లేవు. అటువంటి నదిపై యీ యల్లవరం చెరువు ఆధారపడి వుంది ఇప్పటికి రెండు సంవత్సరాల నుండి ఆ నది నిండుగా ప్రవహించిందనే ఆధారాలు ఏమీ లేవు. దాని క్రింద కొంత భూమి సాగుతున్నదని దానిని 'తరి' క్రింద చేర్చారు. దాదాపు 400 లేక 500 ఎకరాలకు నీరు ప్రవహించినా ఇంకో 400, 500 ఎకరాలకు ఏ కాలంలో కూడా నీరు Supply అయినట్లు లేదు. కాని యీ రైతులు పన్నులు మాత్రం అధికంగానే చెల్లిస్తున్నారు. ఈ విషయంపై అక్కడి రైతాంగం కూడా ఎంతో ఆందోళన చేశారు. ఎంతో మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. ఈ చెరువు క్రింద కనీసం 400 ఎకరాలు మెట్ట ప్రాంతంగానే వుండిపోయింది గాని ఆ భూములను కూడా 'తరి' క్రింద చేర్చి పన్ను వసూలు చేస్తున్నారు. ఇప్పుడు 100% levy వేస్తున్నాం అని చెప్పితే యింకా భారము ఎక్కువ అవుతుంది కాబట్టి రెవెన్యూ

మంత్రి గారు వెంటనే ఆలోచన చేసి దీనిని తగు విధంగా సవరించాల్సివుంటుంది. అక్కడ దాదాపు ఎకరాకు 10 రూపాయలు కూడా వసూలు చేస్తున్నారు గాని వారికి కావలసిన నీరు మాత్రం supply చేయబడలేదు. అందుచేత యీ అదనపు విధింపును తొలగించడమే కాకుండా యిప్పటికే వారు ఎక్కువగా కట్టిన డబ్బును వాపసు చేయవలసినదిగా మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను. అందుచేత రైతులకు కావలసిన సౌకర్యాలను యిప్పటికైనా కలిపిస్తారని వారి తరపున ప్రార్థిస్తున్నాను

శ్రీ కె రామచంద్రా రెడ్డి (రామన్నపేట)—అధ్యక్షా, ప్రభుత్వం యీ నీటి వనర్లను major, medium, minor irrigation అని మూడు విధాలుగా వర్గీకరించింది. కాని వాటన్నింటిని యిప్పుడు ఒకేరకం క్రిందకు తీసుకువచ్చి యీభూములనుండి హెచ్చుడబ్బు రాబట్టాలనే ఉద్దేశముతో ప్రభుత్వం వున్నది వాటిని పెద్దపెద్ద నదులైనటువంటి గోదావరి, కృష్ణాలతో సమముగా పరిగణించి శిస్తు వేయడం జరుగబోతోంది. ఇప్పుడు యీ షెడ్యూలుక్రింద చూపిన చెరువులు, వర్షాలుపడి వాగులు పారితె నిండి, వాటిక్రింద 400 లేక 500 ఎకరాలు సాగుఅవుతాయి. కాని దురదృష్టవశాత్తు వాటన్నింటిని 1st class water sources క్రింద చేర్చి పన్నులు ఎక్కువచేస్తున్నారు. ఇది న్యాయంకాదు. అందుచేత మాజిల్లాకు సంబంధించిన యీ 7 ప్రాజెక్టుల విషయం పునరాలోచించాలని కోరుతున్నాను ఒకటిరెండు ఉదాహరణలు నేను చెప్పదలచుకున్నాను. మాకు బీమునిపల్లి ప్రాజెక్టువుంది దానిక్రింద 1800 ఎకరాలు ఆయకట్టువుందని ప్రభుత్వం లెక్కలువేసింది. గాని యీ ప్రాజెక్టుక్రింద నిజంగా 750 ఎకరాలు మాత్రమే సేద్యంఅవుతున్నది అధ్యక్షా మిగితాభూమి యీ 10 సంవత్సరాల కాలంనుంచి సేద్యంకావడంలేదు. అంతేకాకుండా ఒక కారు (ఒకపంట) మాత్రమే సేద్యం అవుతోంది. ఇలాంటి ప్రాజెక్టును first class water source క్రింద జమకట్టి 20 రూపాయలు నుంచి 26 రూపాయలవరకు పన్ను వేయడం సమంజసం కాదని నేను మనవిచేస్తున్నాను. మరొక విషయమేమంటే నీటి supply ఉన్నప్పటికీ యీ చెరువుక్రింద ఉన్న భూములలో ఎకరాకు 3, 4 లేక 5 బస్తాలు పండితే మహాఎక్కువ. మంచి ఎరువులువేస్తే 10 బస్తాలు పండుతుందేమో. ఇప్పుడు యీ భూములపై ఎకరాకు 8 రూపాయలు చెల్లిస్తున్నారు. దీనిని యిప్పుడు అకస్మాత్తుగా రు. 20 నుంచి రు 26 వరకు పెంచినారు. ప్రస్తుతం ఆ ఆయకట్టుపై 6 వేల రూపాయలు మాత్రం పన్ను వసూలుచేస్తున్నారు. ఇప్పటి యీ అదనపు పన్నువల్ల అది 15 వేల రూపాయలవరకు పెరిగేఅవకాశం వుంది. ఒక కారు (పంట) పండే పొలం ఇది. యీ ప్రాజెక్టుక్రింద 1800 ఎకరాలు సేద్యం అవుతుందని అనుకుంటె 750 ఎకరాలు మాత్రం సేద్యం అవుతున్నది ఇది ఎంతన్యాయమో ఆలోచించండి. అంతేకాదు, డిండి ప్రాజెక్టు చూడండి. దానిక్రింద 10 వేల ఎకరాల ఆయకట్టు వుంటుంది. వానాకాలంలో ఆ 10 వేల ఎకరాలు సేద్యం అవుతుంది. వేసంగిలో 5 వేల ఎకరాలు మాత్రం సేద్యం అవుతుంది. అది నదికాదు. అది ఒక వాగు. దానిలో 2 వేల్ల

ఎకరాలు పై ఎకరాకు 6 రూ చొప్పున శిస్తువున్నది. యింకొక 2 వేల ఎకరాలపై 12 రూ. చొప్పున వున్నది. 4 వేల ఎకరాలపై ఎకరాకు రు 10 చొప్పున శిస్తువున్నది. మిగతా 2 వేల ఎకరాలకు ఎకరాకు 8 రూ. చొప్పున శిస్తువుంది. ఇప్పుడు యీ ఆక్టుప్రకారం 6 రూపాయలు వుండినది 20 రూపాయలు అయి, దానిపై మొదటలో 12 వేలు రూపాయలు వచ్చేది యిప్పుడు 40 వేల రూపాయలకు పెరుగుతుంది. అదేవిధంగా 2 వేల ఎకరాలకు 8 రూపాల చొప్పున చెల్లిస్తే 16 వేల రూపాయలు ఆదాయం వచ్చేది. ఇప్పుడు అది దాదాపు 40 వేల రూపాయలవరకు పెరిగిపోయింది. అదేరీతిగా 4 వేల ఎకరాలు పై ఎకరాకు 10 రూ॥ చొప్పున 40 వేల రూపాయలు చెల్లిస్తూ వుంటే యిప్పటి ఆక్టు మూలంగా అది 80 వేల రూపాయిలకు పోతుంది. తరువాత 12 రూపాయలు చొప్పున 2 వేల ఎకరాలపై శిస్తు చెల్లించేది యిప్పుడు యీ రు. 20 లు ప్రకారం 48 వేలకు పోతుంది. ఎందుచేతనంటె యీ భూము లన్నింటిపై 100 % levy వేయమన్నారు. కాబట్టి యీ విధంగా పెరిగి పోతుంది. ప్రస్తుతం యీ ఆయకట్టుపై 2 లక్షల 80 వేల రూపాయలు ఆదాయం వస్తుంటే యిప్పుడు అదనంగా 1 లక్ష 16 వేలు రైతులు చెల్లించుకో వలసి వస్తుంది ప్రధానంగా నల్లగొండ జిల్లాలోని దేవరకొండ తాలూకా చాలా వెనుకబడినప్రాంతం. రైతులు చాలా బీదవారు. అక్కడ తరచువచ్చే కరువు కాటకాలను దూరం చెయ్యాలనే ఉద్దేశ్యంతోనే యీ ప్రాజెక్టులు కట్టబడినాయి వీటిని 1st class source క్రింద చేర్చడం న్యాయం కాదు. ఆదేవిధంగా ఆసిఫ్ నగర్ ప్రాజెక్టులను కూడా యీ ఆక్టునుండి మినహా యింపు చెయ్యాలి ఈ జిల్లాలోనే మూసి ప్రాజెక్టు ఒకటి వున్నది. అది ఒక పెద్దనది మిగతావన్ని చిన్న చిన్న వాగులు తరచుగా వరదనీరువలె వచ్చి పోతూ వుంటుంది. ఒక కారు పండితే రెండవకారు పండదు. అందుచేత నేను చెప్పినవిషయాలను మంత్రిగారు సానుభూతితో పరిశీలించి యీ రెండు ప్రాజెక్టులను యీ 1st class schedule నుండి మినహాయించమని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ (పాతపట్నం):— అధ్యక్షా. ఈ 4వ క్లాజును బలపరుస్తూ దీనిపై కొన్ని ముఖ్యవిషయాలు మనవిచేయదలచుకున్నాను. దీనిలో Schedule (1) లో 'Srikakulam Minor River system' అని ఉదహరించారు. ఆ షెడ్యూలులోని నాగావళి వంశధార open head channels ఉన్నాయి. వాటి వల్ల షుమారు 64 నుండి 66 వేల ఎకరాల వరకు benefit అవుతున్నాయి. అయినప్పటికి యీ open head channels వలన సరియైన పైరుముకు నీరు రాక ఒక్కొక్కప్పుడు ఆలస్యం జరుగుతుంది. అందువల్ల పంట కొంత దెబ్బతినడానికి అవకాశాలు వున్నవి. ఇప్పుడు యీ channels ను Schedule (1) లో చేర్చడం వల్ల రైతులకు కొంత యిబ్బందిగా వుంటుందేమోనని నేను ముఖ్యంగా ప్రభు త్వానికి మనవి చేస్తున్నాను. ఈ Schedule లో నిలపబడిన channels లో 8 నెలలు నీరు వుండదు. ప్రభుత్వం యొక్క అశ్రద్ధవల్ల

ఆ channels క్రింద వున్న కాల్వలో యిసుక మేటలు వేసి నీరు ఆ బట్టెలలో (కాల్వలలో) పారకపోవడం జరుగుతోంది. రైతులే కష్టపడి ఆ ఇసుకను బయటకు తీయడం జరుగుతున్నది. అందుచేత యీ విషయాన్ని ప్రభుత్వం గమనించాలని నేను మనవిచేస్తున్నాను ఇక రెండవ విషయం చెరువులు గురించి చెప్పదలచుకున్నాను. మనదేశంలో నిజంగా irrigation అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో జరుగుతున్నప్పటికి యీ చెరువులను మాత్రం నిర్లక్ష్యం చేయడం జరుగుతోంది. మరమ్మత్తులు చేయడానికి ధనాభావం కూడా ఒక కారణంగా చెప్పుతున్నారు. కాని యీనాడు యీ బిల్లువల్ల రైతాంగం మహత్తరత్యాగం చేయనున్నది. అందుచేత వారికి తగిన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వంపై గురుతరమైన బాధ్యత వుందని నేను చెప్పకతప్పదు. ఇంతధనం మనం చెల్లిస్తున్నప్పటికి నా చెరువు మరమ్మతు కాలేదనిరైతు ప్రభుత్వందగ్గరికి పోయేసరికి డబ్బు లేదని చెప్పకుండా ఎక్కువ శ్రద్ధతీసుకొని మరమ్మతు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైన వుందని నేను మనవిచేస్తున్నాను. ఏ పరిస్థితులలో కూడా మా చెరువులు మరమ్మత్తు చేయలేదనిగాని నా చెరువు పోయిందనిగాని complaints రాకుండా ప్రభుత్వం military discipalne తో పోయి వాటిని repair చేసి రైతులకు సక్రమంగా సకాలంలో నీరు వచ్చేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. ఇందులో చెరువులోపల 20 ఎకరాలవరకు సాగుఅయ్యే భూములను ఒక లిస్టుక్రింద యిచ్చారు చాలా సంతోషమే కాని 20 ఎకరాలుకంటె 30 లేక 35 ఎకరాలు అని సవరిస్తె కొంతవరకు రైతాంగానికి సంతోషంగా వుంటుందని కూడా నేను మనవిచేస్తున్నాను మనము యీనాడు యీ శాసనం హడావిడిగా pass చేయబోతున్నాము. ఇప్పుడు యింకా detailed గా యోచన చేయడానికి అవకాశంలేదు కాబట్టి తరువాతనైనా దీనివల్లవచ్చే సాధకబాధకాలను పరిశీలింపచేయించి న్యాయం సమకూర్చడానికి ప్రయత్నం చేయాలనిమాత్రం నేను మనవి చేస్తున్నాను. ఇది సామాన్యవిషయంకాదు. ఈనాడు ప్రభుత్వముకూడా చాలా బాధతో ఈ శాసనాన్ని తయారు చేస్తున్నదన్న సంగతి అందరికి తెలుసు. రైతాంగము ఈనాడు మంచిస్థితిలో ఉన్నదని చెప్పడానికి వీలులేదు. దేశ అభివృద్ధి కార్యక్రమముల నిమిత్తము ఈ పన్నులు వేస్తున్నారని రైతాంగం కూడా గుర్తిస్తున్నది. కాని అంతకంటె గురుతరమైన బాధ్యత ప్రభుత్వంపై ఈనాడున్నదని మనవిచేస్తున్నాను. శ్రీకాకుళం, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి మెట్టప్రాంతాలలో, తెలంగాణాలో, రాయలసీమలో చెరువులు మరమ్మతు కాలేదని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా Taken-over estates లలో, జమీందారి areas లలో Inamdari area లోని చెరువులసంగతి మనకు తెలుసు. శ్రీకాకుళం జిల్లాలో 15 ఏండ్లనుండి మరమ్మత్తుకాని చెరువులు ఎన్నో ఉన్నాయి ఈ బిల్లు శాసనం అయిన తరువాత చెరువులు మరమ్మత్తు కాలేదని ఎవరైన చెబితే ప్రభుత్వము నిర్లక్ష్యం చేయడానికి వీలులేదని మనవిచేస్తున్నాను. కష్టదశలోవున్న రైతాంగం పన్నుల భారాన్ని మోస్తున్నప్పుడు వారి అవసరాలు తీర్చడానికి బడ్జెటులో వున్న ఏ demand నైన ఉపయోగించాలి. వారికి ముఖ్యంగా నీటి సప్లయి చేయాలి. కావలసిన వర్షం పడుతుంది. కాని నీరు

నిలువడానికి వీలులేని పరిస్థితి వుంది. గట్లు కొట్టుకుపోయాయి—వాటిని వెంటనే మరమ్మత్తు చేయవలసిన అవసరముంది ఈ శాసనం తయారుచేసిన తరువాత ఎనిమిది, పది నెలల్లో చెరువుల మరమ్మత్తుపై యుద్ధం ప్రకటించవలసిన అవసరం వుంది. వెంటనే P. W. Department కు చెరువులన్ని మరమ్మత్తు చేయుటకుగాను తగు ఆదేశములివ్వాలని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదా లర్పిస్తూ విరమిస్తున్నాను

*శ్రీ యం. పిచ్చయ్య (పాయకరావుపేట).—అధ్యక్షా, విశాఖపట్నం జిల్లా ఎలమంచిలి తాలూకాలో Trunk Road కు కుడివైపున వున్న భూములన్నీ సముద్ర ప్రాంతానికి చాలా సమీపములో వున్నాయి తాండవ, శారదానదులు, వర్షాలుపడి బాగా ప్రవహించితే ఈ భూములు సాగు అవుతవి. వీటికి regulated water system గాని ప్రాజక్టులుగాని లేవు. కాలువలు త్రవ్వుకొని వాటిద్వారా వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇప్పటికి కూడా డిమిలి ప్రాంతములో కొన్ని వందల ఎకరాలు సాగు అవడంలేదు. ఆ ప్రాంతాలలో 15 ఆగస్టువరకు నాట్లు వేయడం జరుగుతుంది. అక్కడికి నేను వెళ్లినప్పుడు తెలిసింది. అక్టోబరు నెలలో వర్షాలు పడితే పంటలు మురిగిపోతాయి. ఆ పరిస్థితులలో అక్కడి రైతాంగం విపరీతమైన పన్నులభారం భరించలేక బాధపడుతున్న సంగతి ప్రభుత్వానికి తెలుసు ఆ ప్రాంతాలలో ప్రభుత్వము ప్రాజెక్టులు కట్టకుండా, ప్రకృతి అనుగ్రహంవల్ల లభించు నీటితో వ్యవసాయం చేసుకొంటున్న అట్టి రైతాంగము మీద పన్నులు వేయాలనే ఆలోచన సరైనదికాదు. గత 15, 20 సంవత్సరాల చరిత్రను పరిశీలించినట్లయితే, పాయకరావుపేట, నక్కపల్లి ప్రాంతాలలో పంటలు పండడం లేదని ప్రభుత్వము శిస్తు Remission అనేక పర్యాయాలు ఇచ్చినట్లు తేలుతుంది. గత అయిదు సంవత్సరాలనుండి వరుసగా శిస్తు Remission ఇవ్వడం జరుగుతుంది. అక్కడ పంటకూడా ఎకరానికి మూడు బస్తాలనుండి ఏడు బస్తాలకు మించి ఏ పరిస్థితులలోను మించదు. అటువంటి భూములమీద అదనంగా శిస్తు పెంచడం ఘోరమైన అన్యాయం- ఇప్పటికే రైతాంగం బాగా చితికిపోయింది. ఈ పరిస్థితులన్నీ గమనించి అటువంటి భూముల జోలికిపోవడంఅంటే రైతుల వెన్నెముకమీద కొట్టడం తప్పితే ఇంకొకటికాదు. ఒకవిషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇటీవల పట్టాలు ఇవ్వబడిన బంజర్లు చాలాతక్కువలో దానికి చెందినవి. వ్యవసాయ కార్మికులు అనేక కష్టాలకు ఓర్చి చవిటి భూములను సారవంతం చేసుకున్నారు. ఆ భూములలో కూడా పంట ఏడు బస్తాల నుండి 10 బస్తాల కంటే, ఎకరాకు, ఎక్కువ పండదు. గతంలో వ్యవసాయ కార్మికులు ఈ బంజర్లకు penalties ఇచ్చుకోలేక, పట్టాలు చేసుకోడానికి revenue అధికారులకు లంచాలు ఇచ్చి అనేక అప్పులకు లోనైనారు ఈ భూముల మీద శిస్తు పెంచడం చాలా అన్యాయం ఇట్ల కృంగిపోతున్న రైతుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కనీసం Gagette notification ఇచ్చే సమయంలోనైన మంత్రి గారు ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటాను.

*శ్రీ ఏ. రామచంద్రా రెడ్డి (భోన్‌గిరి):—అధ్యక్షా, అధిక పన్నులకు సంబంధించిన 4 వ clause ఉన్నది ఉన్నట్లు pass అయితే ఈ నాటి రైతాంగం తమ తండ్రి తాతల నుండి చేస్తున్న భూములను వదిలిపెట్టి చిప్ప కడుముంత చేతపట్టుకొని బజాటనకు బయలుదేరవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈ పరిస్థితిని గ్రహించక రైతాంగం ఇచ్చే స్థితిలో వున్నదని నూటికి నూరు పాళ్ళు పన్ను హెచ్చించడం చాలా విచారం. మేము సూచించిన సవరణలలో కొన్నింటినినైన అంగీకరిస్తే రైతాంగముకు మేలు చేసినట్లవుతుందని మనవి చేస్తున్నాను ఈ clause లో 79 major ప్రాజక్టుల list చూపించారు ఈ 79 లో కృష్ణా, గోదావరి ఆనకట్టలతోపాటు తెలంగాణా లోని చిన్న చిన్న చెరువులను కూడా కలిపారు. ఆ ప్రాజెక్టుల క్రింద వుండే భూములకు ఒక పంట పండే వాటికి రు 20 ల నుండి రు. 26 ల వరకని, రెండవ పంట పండే వాటికి రు 30 ల నుండి రు. 36 39 ల వరకనివుంది కృష్ణా గోదావరి ఆనకట్టల క్రింద ఉన్న తరి భూములలోనే రెండు పంటలు సరిగా పండడంలేదు. ఇంత పెద్ద ఆనకట్టల క్రింద వున్న భూముల్లోనే రెండు పంటలు పండినప్పుడు 100, 200 ఎకరాల భూమి వుండే తెలంగాణా చెరువుల సంగతి మీకు తెలియనిదికాదు. తెలంగాణాలో చిన్న చిన్న చెరువులను ఆరోజులలో ప్రాజెక్టులు అన్నారు. దిండి ప్రాజెక్టు క్రింద 10,000 ఎకరాల భూమి వుంటుంది. ఊట్కూరు అనే చెరువు మిర్యాలగూడెం తాలూకాలో వుంది. 1000 ఎకరాల భూమి ఉన్నప్పటికి పంట పండదు. ఇలాగె సరళసాగర్, శనిగరం, కోయలసాగర్ మరియు శాలిగౌరారం మొదలగు చిన్న చిన్న చెరువులన్నింటిని కండ్లు మూసుకొని ఈ 79 ప్రాజెక్టులలో చేర్చారు. తెలంగాణాలో ఈ చెరువుల క్రింద రు. 8 ల నుండి రు 12 ల వరకు పన్ను వుంది. ఈ చట్టం అమలులోకి వస్తే రు. 20 నుండి రు. 26 వరకు రెండవ పంట పండే వాటికి అయితే రు 30 ల నుండి రు. 39 ల వరకు అవుతుంది రెట్టింపుకంటే కూడా ఎక్కువ అవుతుంది. తెలంగాణాలో రైతాంగముపైన మోయరాని పన్ను వుందని నేను చెప్పవలసిన అవసరంలేదు. ఆంధ్ర దేశములో రాయలసీమ తెలంగాణా ఆంధ్ర మొదలగు వివిధ ప్రాంతాలు పర్యటించిన తర్వాత అనంతరామన్ కమిటీ ఇచ్చిన 600, 700 పేజీల report ను చూసినట్లతే తెలుస్తుంది.

Mr. Deputy Speaker:—We shall now adjourn and meet tomorrow at 3.00 p m.

The House then adjoured till Three of the clock on Friday, the 3rd August, 1962.